

అనంతపురం/శ్రీ సత్యసాయి

తెలుగు జాతీయ దినపత్రిక

వార్త

మంగళవారం 11 ఆగస్టు 2026 పేజీలు : 04


# గ్రామీణ విద్యార్థుల భవిష్యత్తుకు విద్యాచక్రం

- నడక బాధలకు చెక్ పెట్టేందుకు రూ.5 కోట్లతో 7,300 సైకిళ్ల పంపిణీకి శ్రీకారం
- విద్యార్థులను మొబైల్, సోషల్ మీడియాకు దూరంగా ఉంచాలి: ఎమ్మెల్యే అమిలినేని సురేంద్రబాబు





సైకిళ్లను విద్యార్థులకు పంపిణీ చేస్తున్న దృశ్యం, ఎమ్మెల్యేకు కృతజ్ఞతలు తెలుపుతున్న విద్యార్థులు

**కళ్యాణదుర్గం, ఆగస్టు 10, ప్రభాతవార్త:**

గ్రామీణ ప్రాంతాల నుంచి పాఠశాలలకు నడుచుకుంటూ వెళ్లే విద్యార్థుల ఇబ్బందులను తొలగించి, వారి విద్యాభ్యాసానికి మరింత ప్రోత్సాహం అందించాలనే లక్ష్యంతో విద్యాచక్రం కార్యక్రమం ద్వారా సైకిళ్లను అందిస్తున్నామని కళ్యాణదుర్గం ఎమ్మెల్యే అమిలినేని సురేంద్రబాబు తెలిపారు. ఎస్సార్సీ సంస్థ తరఫున రూ.5 కోట్ల వ్యయంతో నియోజకవర్గ వ్యాప్తంగా 9, 10 తరగతులు, ఇంటర్ చదువుతున్న గ్రామీణ విద్యార్థులకు 7,300 సైకిళ్లను పంపిణీ చేస్తున్నట్లు వెల్లడించారు. శెట్టూరు మండలం మాకోడికి గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో సోమవారం విద్యార్థులకు సైకిళ్ల పంపిణీ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి టీడీపీ మండల, స్థానిక నాయకులు, విద్యాశాఖ అధికారులు, పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, విద్యార్థుల తల్లిదండ్రులు హాజరయ్యారు. ఎమ్మెల్యే స్వయంగా విద్యార్థులకు సైకిళ్లను అందజేశారు.



ఎమ్మెల్యేను సన్మానిస్తున్న దృశ్యం

**విద్యార్థులే రాష్ట్ర భవిష్యత్తు:**

ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ విద్యార్థుల బంగారు భవిష్యత్తును తీర్చిదిద్దేందుకు కూటమి ప్రభుత్వం విద్యకు అత్యధిక ప్రాధాన్యత ఇస్తోందన్నారు. పాఠశాలల్లో కార్పొరేట్ స్థాయి మౌలిక వసతులు కల్పించడంతో పాటు విద్యార్థులకు యూనిఫాం, షూస్, బెల్టు, బ్యాగులు, పుస్తకాలు అందిస్తున్నామని తెలిపారు. నాణ్యమైన సన్నబియ్యంతో మధ్యాహ్న భోజనం అందిస్తూ ప్రభుత్వ పాఠశాలలను బలోపేతం చేస్తున్నామని పేర్కొన్నారు. గ్రామాల్లో పర్యటించే సమయంలో పుస్తకాల బ్యాగులు మోసుకుంటూ కిలోమీటర్ల మేర నడుచుకుంటూ పాఠశాలలకు వెళ్తున్న విద్యార్థులను చూసి బాధ కలిగిందని, వారి ఇబ్బందులను ఏదో ఒక విధంగా తొలగించాలని అప్పుడే నిర్ణయించుకున్నానని ఎమ్మెల్యే చెప్పారు. అందులో భాగంగానే నేడు విద్యార్థులకు సైకిళ్లు అందించడం ఆనందంగా ఉందన్నారు.

**పిల్లలను మొబైల్, సోషల్ మీడియాకు దూరంగా ఉంచాలి:**

తల్లిదండ్రులు తమ పిల్లల భవిష్యత్తుపై ప్రత్యేక శ్రద్ధ చూపాలని ఎమ్మెల్యే సూచించారు. పిల్లలను అనవసర పనులకు కేటాయించకుండా చదువుకు ఎక్కువ సమయం కేటాయించేలా చూడాలన్నారు. ముఖ్యంగా మొబైల్ ఫోన్లు, సోషల్ మీడియాకు విద్యార్థులను దూరంగా ఉంచి ఉన్నత విద్య వైపు ప్రోత్సహించాలని కోరారు.

**తల్లికివందనం ద్వారా ప్రతి విద్యార్థికి ప్రయోజనం:**

కూటమి ప్రభుత్వం ఇచ్చిన హామీ మేరకు ఇంట్లో ఒకటో తరగతి నుంచి ఇంటర్ వరకు చదువుతున్న విద్యార్థులు ఎంతమంది ఉంటే అంతమందికీ తల్లికివందనం పథకం ద్వారా ప్రయోజనం కల్పించామని ఎమ్మెల్యే తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం రూ.10,190 కోట్లు >>3

# నిరసన గళంపై ఆంక్షల కత్తి..!

- ❖ డీఎస్సీ అక్రమాలపై నిరసన ర్యాలీకి పెద్దారెడ్డి పిలుపు
- ❖ పెద్దారెడ్డిని ఇంటి పరిసరాలు దాటనివ్వని పోలీసులు
- ❖ ర్యాలీకి మద్దతుగా వస్తున్న పెద్దిరెడ్డి, అనంతను అడ్డుకున్న పోలీసులు
- ❖ ఇంకెన్నాళ్లీ బానిస బతుకులని ఆగ్రహించిన పెద్దారెడ్డి



ముచ్చుకోట వద్ద రోడ్డుపై బైఠాయించిన పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి, అనంత వెంకట్రామిరెడ్డి

**తాడిపత్రి, ఆగస్టు 10, ప్రభాతవార్త**

డీఎస్సీ-2025 నియామకాల్లో అక్రమాలపై నియోజకవర్గ స్థాయి నిరసన ర్యాలీకి వైకాపా మాజీ ఎమ్మెల్యే కేతిరెడ్డి పెద్దారెడ్డి సోమవారం పిలుపునివ్వడంతో భారీ ఎత్తున కార్యకర్తలు, నాయకులు తాడిపత్రికి తరలివచ్చారు.

మొదట అనుమతిచ్చారని పెద్ద సంఖ్యలో నియోజకవర్గంలోని మండలాల నుంచి వాహనాల్లో కార్యకర్తలు తరలివచ్చారు. అయితే పోటాపోటీగా తెదేపా నాయకులు కూడా ఇంటింటికి తెదేపా కార్యక్రమం తలపెట్టడంతో పోలీసులు ఇరు పార్టీల నాయకులపై ఆంక్షలు విధించారు. తాడిపత్రి పట్టణ ప్రవేశ మార్గాల్లో పోలీసులు చెక్‌పోస్టులు ఏర్పాటు చేసి ఇరు పార్టీల నాయకులు, కార్యకర్తలు పట్టణంలోకి ప్రవేశించకుండా నిలువరించారు. పోలీసుల ఆంక్షలను కాదని వేలాది మంది వైకాపా కార్యకర్తలు పెద్దారెడ్డి ఇంటికి చేరుకున్నారు. నాయకులు, కార్యకర్తలతో కలసి ర్యాలీగా బయలు దేరగానే పోలీసులు పెద్దారెడ్డిని చుట్టిముట్టి కదలనీయకుండా అడ్డుకున్నారు. దీంతో కార్యకర్తలు పోలీసులతో వాగ్వాదానికి దిగారు. పోలీసులు, వైకాపా నాయకులు, కార్యకర్తల మధ్య తోపులాట చోటు చేసుకుంది. విషయం తెలుసుకున్న మాజీ మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి, జిల్లా వైకాపా అధ్యక్షులు అనంత వెంకట్రామిరెడ్డి తదితరులు పెద్దారెడ్డికి మద్దతుగా అనంతపురం నుంచి తాడిపత్రికి బయలు దేరారు. సమాచారమందుకున్న పోలీసులు ఆ ఇద్దరు నాయకులను ముచ్చుకోట వద్ద జాతీయ రహదారిపై అడ్డుకున్నారు. తమ ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు తాడిపత్రికి మిమ్మల్ని అనుమతించడం కుదరదంటూ సీఐ నరేంద్రరెడ్డి, ఎస్సై రాఘవేంద్రలు వారిని ఆపేశారు. దీంతో పోలీసుల ఆంక్షలకు నిరసనగా పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి, అనంత వెంకట రామిరెడ్డిలు రోడ్డుపైనే బైఠాయించారు. వారికి సంఘీభావంగా వైకాపా రాష్ట్ర కార్యదర్శి రమేష్‌రెడ్డి, పెద్దారెడ్డి తనయుడు కేతిరెడ్డి హర్షవర్ధన్‌రెడ్డిలు కూడా రోడ్డు >>3



కేతిరెడ్డి పెద్దారెడ్డి ఇంటి వద్ద కార్యకర్తల సమూహం



కార్యకర్తలనుద్దేశించి మాట్లాడుతున్న కేతిరెడ్డి పెద్దారెడ్డి

# డీఎస్సీ పై సీబీఐ విచారణ జరపండి

- ప్రజల గొంతును అణచలేరు న్యాయం కోసం మా పోరాటాన్ని ఆపలేరు - ప్రభుత్వం పై నిప్పులు చెరిగిన డాక్టర్ సాకే శైలజనాథ్



ర్యాలీ నిర్వహిస్తున్న వైసీపీ నాయకులు



సమావేశంలో మాట్లడుతున్న శైలజనాథ్

**బుక్కరాయసముద్రం ఆగస్టు 10 ప్రభాతవార్త**

విద్యార్థుల భవిష్యత్తు మా రాజకీయ అజెండా కాదు మా బాధ్యత హామీలు కాదు అమలు కావాలి మాటలు వద్దు డీఎస్సీ పై సీబీఐ విచారణ జరపండి పేద విద్యార్థుల చదువు ఆపే ప్రభుత్వ విధానాలను ప్రశ్నిస్తామని ప్రభుత్వం పై నిప్పులు చెరిగిన డాక్టర్ సాకే శైలజనాథ్,సోమవారం బుక్కరాయసముద్రం మండల కేంద్రంలో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ శ్రేణుల తో కలసి మండల పార్టీ అధ్యక్షుడు గువ్వల శ్రీకాంత్‌రెడ్డి అధ్యక్షతన నిర్వహించిన ర్యాలీకి నియోజకవర్గం సమన్వయకర్త డాక్టర్ సాకే శైలజనాథ్ ముఖ్య అతిథులుగా పాలొగన్నారు.ఈ ర్యాలీ పెద్దమ్మగుడి దగ్గర నుండి ప్రారంభమైయి ఆర్‌టీసీ బస్టాండ్ వరకు కొనసాగింది.ఈ సందర్భంగ శైలజనాథ్ మాట్లడుతూ బుక్కరాయసముద్రం మండల కేంద్రంలోమనం నిర్వహించిన ఈ ర్యాలీ ఒక సాధారణ రాజకీయ కార్యక్రమం కాదు ఇది నిరుద్యోగ యువత ఆక్రందనకు ప్రతిరూపం ఇది విద్యార్థుల భవిష్యత్తు కోసం చేస్తున్న పోరాటం.డీఎస్సీ అభ్యర్థులకు న్యాయం చేయాలనే డిమాండ్. డీఎస్సీ ప్రక్రియ పై అభ్యర్థుల నుంచి తీవ్ర ఆరోపణలు వస్తున్నాయి. అక్రమాలు జరగలేదని ప్రభుత్వం నమ్ముతున్నప్పుడు సీబీఐ విచారణకు ఎందుకు భయపడుతోంది,సీబీఐ విచారణకు సిద్ధమవ్వండి నిజాలు బయటికి రానివ్వండి. విద్యాశాఖకు సంబందించిన ఇంత తీవ్రమైన ఆరోపణలు వస్తున్నప్పుడు సంబందిత మంత్రి ప్రజలకు సమాదానం చెప్పాల్సిన బాధ్యతలేదాని ప్రభుత్వం పై ధ్వజమెత్తారు.ప్రభుత్వం వెంటనే డీఎస్సీ వ్యవహారం పై సీబీఐ విచారణ జరపాలి,బాధ్యత వహిస్తూ విద్యాశాఖ మంత్రి లోకేష్ రాజీనామ చేయాలి,ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలన్నీ వెంటనే విడుదల చేయాలి,నిరుద్యోగ భృతి 3000 రూపాయలు అమలు చేయాలి డిమాండ్‌చేశారు. ఈ కార్యక్రమంలో ఆయనతోపాటు నార్పల సత్యనారాయణ రెడ్డి నియోజకవర్గం పరిశీలకులు ఎల్ఎం మోహన్‌రెడ్డి,భోగాతి ప్రతాపరెడ్డి, బండ్లపల్లి ప్రతాపరెడ్డి,బొమ్మన శ్రీరామిరెడ్డి,ముదుగుపల్లి నాగేశ్వర్‌రెడ్డి, చామలూరు రాజగోపాల్,మండల అధ్యక్షుడు గువ్వల శ్రీకాంత్‌రెడ్డి, రేకులకుంట నారాయణస్వామి,పూల నారాయణస్వామి, మాజీ సర్పంచు పార్వతి, సిపిఐ నియోజకవర్గం కార్యదర్శి నారాయణస్వామి, నందినేని మల్లి,పెద్దకొండయ్య,నందినేని సత్యనారాయణ, ఎల్లారెడ్డి, పరందామరెడ్డి, మహేశ్వర్‌రెడ్డి, ఖాదర్‌వలి,శివశంకర్,అంకె ముసలన్న,సాకే రామాంజి నేయులు, నిమ్మల భాస్కర్,అంజి,మారుతి, ఆదినారాయణతో పాటు పలువురు నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

డిఎస్సీపై అసెంబ్లీలోనే కాదు

# మండలంలో కూడా చర్చించడానికి సిద్దంగా ఉన్నాం

- డిఎస్సీ నియామకాలపై సిబిఐ విచారణ జరిగే వరకు ఉద్యమిస్తాం
- శాంతి యుత ర్యాలీలను అడ్డుకోవడంసిగ్గు చేటు - వైసిపి జిల్లా అధ్యక్షులు అనంత వెంకటరామిరెడ్డి





అనంత వెంకటరామిరెడ్డి ఆధ్వర్యంలో ర్యాలీగా వెళ్తున్న పార్టీ నేతలు, శ్రేణులు, ర్యాలీగా వెళ్తున్న పార్టీ నేతలు

**అనంతపురం సిటీ, ఆగస్టు 10 ప్రభాతవార్త**

డిఎస్సీ నియామకాలలో జరిగిన అక్రమాలపై మంది బలముందని అసెంబ్లీలో చర్చించడానికి సిద్దమని, అధికార పార్టీ నేతలు చెబుతున్నారని అసెంబ్లీలోనే కాదు శాసన మండలిలో కూడా చర్చించేందుకు దైర్యం ఉందా అని వైసిపి జిల్లా అధ్యక్షులు అనంత వెంకటరామిరెడ్డి ప్రశ్నించారు. డిఎస్సీ అక్రమాలపై సిబిఐ విచారణ జరిపించాలని డిమాండ్ చేస్తూ నగరంలోని పాతూరు పవర్ ఆఫీస్ దగ్గర నుంచి గాంధీ విగ్రహం వరకు వైసిపి జిల్లా అధ్యక్షులు అనంత వెంకటరామిరెడ్డి ఆధ్వర్యంలో వైసిపి శ్రేణులు భారీ ర్యాలీని నిర్వహించారు. కార్యక్రమంలో ఎమ్మెల్సీ శివరామిరెడ్డి, జడ్పి ఛైర్మన్ బోయ గిరిజమ్మలతోపాటు పార్టీ ముఖ్య నేతలతోపాటు పెద్ద ఎత్తున పార్టీ శ్రేణులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా డిఎస్సీ అక్రమాలకు వ్యతిరేకంగా నినదించారు. అనంతరం ఏర్పాటు చేసిన సభతోపాటు, మీడియా సమావే శాలలో వైసిపి జిల్లా అధ్యక్షులు అనంత వెంకటరామిరెడ్డి మాట్లాడుతూ.. డిఎస్సీ నియామకాలలో పెద్ద ఎత్తున అవినీతి అక్రమాలు చోటు చేసుకున్నా యని, విమర్శించారు. ప్రధానంగా పేపర్ లీకేజీలతోపాటు స్పోర్ట్స్ కోటాకి సంబంధించి అవినీతి అక్రమాలు జరిగాయన్నారు. డిఎస్సీ నియామకాలలో నిబంధనలను ఇష్టా రాజ్యంగా మార్చి అనుకూలమైన వారికి ఉద్యోగాలు కట్టబెట్టారని ఆరోపించారు. డిఎస్సీ నియామకాలపై సిబిఐ విచారణతోపాటు వాటికి బాద్యత వహించి మంత్రి నారాలోకేష్ రాజీనామా చేయాలని వైసిపి ఆధ్వర్యంలో చేపడుతున్న కార్యక్రమాలకు పెద్ద ఎతు_న బాధిత నిరుద్యోగులతోపాటు ప్రజల నుంచి ప్రజల నుంచి మద్దతు లభిస్తుండటంతో ఓర్వలేక వాటిని అడ్డుకునే ప్రయత్నం చేస్తున్నారన్నారు. అందులో భాగంగానే శాంతియుతంగా వైసిపి ఆధ్వర్యంలో చేపడుతున్న ర్యాలీలలో రాష్ట్ర వ్యాప్తంగా అడ్డుకునే ప్రయత్నం చేయడం సిగ్గు చేటు అన్నారు. డిఎస్సీ అక్రమాలపై అసెంబ్లీలో చర్చిద్దామని కూటమి నేతలు మాట్లాడుతున్నారని, అసెంబ్లీతోపాటు ఉపాధ్యాయ ఎమ్మెల్సీలు ప్రాతినిధ్యం వహించే శాసన మండలిలో కూడా వీటిపై చర్చించేందుకు ముందుకు రావాలని ఆయన డిమాండ్ చేశారు. డిఎస్సీ అక్రమాలను నిరూపించాలని టిడిపి నేతలు మాట్లాడుతున్నారని తొలి ర్యాంకు వచ్చినా ఉద్యోగం ఇవ్వలేదని, ఔట్‌సోర్సింగ్ విభాగంలో పని చేస్తున్న ఉద్యోగి కోర్టుకు వెళ్లడం కంటే సాక్షం ఏముందని ఆయన ప్రశ్నించారు. స్పోర్ట్స్ కోటాకు సంబంధించిన వివరాలను బహిర్గతం చేయక పోవడంలో ఆంతర్యం ఏముందని ప్రశ్నించారు. పారదర్శకంగా ఉద్యోగనియమకాలు చేపట్టి ఉంటే డిఎస్సీ నియామకాలలో ఉద్యోగం పొందిన జాబితాను బహిర్గతం చేయాలని ఆయన డిమాండ్ చేశారు. డిఎస్సీ అక్రమాలపై సిబిఐ విచారణ జరిపిం చాలని, మంత్రి నారాలోకేష్ రాజీనామా చేయాలని, అప్పటి వరకు వైసిపి ఆధ్వర్యంలో ఉద్యమాలు కొనసాగిస్తామని ఆయన స్పష్టం చేశారు. కార్యక్రమంలో పెద్ద ఎత్తున వైసిపి ముఖ్య నేతలు పార్టీ శ్రేణులు పాల్గొన్నారు.

# దశాబ్దాల నిరీక్షణకు తెర..!

- 2008 నుండి సర్వీసు రూల్స్ కోసం బీసీ కాలేజీ హాస్టల్ వార్డెన్ల పోరాటం
- కాలేజీ హాస్టల్ వార్డెన్ల కు కూడా సర్వీస్ రూల్స్ వర్తింపు చేస్తూ గత నెల 16న జీవో విడుదల
- హర్షం వ్యక్తం చేస్తున్న బీసీ కాలేజీ హాస్టల్స్ వార్డెన్లు

**అనంతపురం న్యూటౌన్, ఆగస్టు 10 ప్రభాతవార్త**

అందరూ హాస్టల్స్ వార్డన్లు. కానీ ప్రీ మెట్రిక్ హాస్టల్స్ వార్డెన్లకు మాత్రమే సర్వీసు రూల్స్ ఉన్నాయి. కాలేజ్ హాస్టల్ వార్డెన్లకు సర్వీస్ రూల్స్ లేవు. తమకంటే వెనుక జాయిన్ అయిన వార్డెన్లు, తమ హాస్టల్స్ లో పనిచేసిన వర్కర్లు పదోన్నతులు తీసుకొని ఆఫీసర్లుగా ముందుకు వెళ్తున్నారు. అయితే తమకు కూడా సర్వీస్ రూల్స్ వర్తింపు చేయాలని 2008 నుండి బీసీ కాలేజ్ హాస్టల్ వార్డెన్లు పోరాటం చేస్తున్నారు. ఆ పోరాటానికి ఫలితంగా కాలేజ్ హాస్టల్ వార్డన్లకు కూడా సర్వీస్ రూల్స్ వర్తింపు చేస్తూ గత నెల 16న ప్రభుత్వం జీవోను విడుదల చేసింది.

ఉమ్మడి అనంతపురం జిల్లాలో 34 మంది బీసీ కాలేజ్ హాస్టల్ వార్డెన్లు పనిచేస్తున్నారు. రాష్ట్రవ్యాప్తంగా దాదాపు 400 మంది పనిచేస్తున్నారు. వీరందరూ 2008లో డైరెక్ట్ రిక్రూట్మెంట్ ద్వారా నియామకం అయ్యారు. అయితే అప్పుడు హాస్టల్స్ అంటే కేవలం ప్రీ మెట్రిక్ హాస్టల్స్ మాత్రమే అని ప్రభుత్వం భావించింది. అందువలన ప్రీ మెట్రిక్ హాస్టల్స్ వార్డెన్లు వే వేరు, కాలేజ్ హాస్టల్ వార్డెన్లు వేరు అని ప్రభుత్వము భావించి సర్వీస్ రూల్స్ వర్తింపు చేయలేవు. అయితే సోషల్ వెల్ఫేర్, ఎస్టీ వెల్ఫేర్ లో పనిచేస్తున్న కాలేజ్ హాస్టల్ వార్డెన్లకు ప్రీ మెట్రిక్ హాస్టల్ వార్డెన్లతో పాటు సమానంగా ప్రభుత్వము సర్వీసు రూల్స్ వర్తింపు చేసి పదోన్నతులు కూడా పొందుతున్నారు. అయితే తమకు కూడా ప్రీ మెట్రిక్ హాస్టల్స్ వార్డెన్లతో సమానంగా సర్వీసు రూల్స్ వర్తింపు చేయాలని బీసీ కాలేజ్ హాస్టల్ వార్డెన్లు ఆ శాఖ ప్రిన్సిపల్ సెక్రెటరీ, డైరెక్టర్, మంత్రి, జిల్లా కలెక్టర్, ఇతర ప్రజాప్రతినిధులను పలుమార్లు కలిసి వినతి పత్రాలు అందజేశారు. అయితే అందుకు స్పందన లేదు. దీంతో కోర్టులో కేసు కూడా వేశారు. అయినా కూడా స్పందన రాలేదు. ఇలా ఏళ్ళు గడుస్తున్నాయి. కానీ సర్వీసు రూల్స్ మాత్రం వర్తింపు చేయలేదు. అయితే మరోపక్క తమ తర్వాత రిక్రూట్మెంట్ అయిన బీసీ ప్రీ మెట్రిక్ హాస్టల్ వార్డెన్లు, తాము వార్డెన్ గా పనిచేస్తున్న హాస్టల్ లో పనిచేసిన వర్కర్లు పదోన్నతులు పొందుతూ ముందుకు వెళ్తున్నారు. అందులో చిత్తూరు జిల్లాలో పనిచేస్తున్న ఓ హాస్టల్ వర్కర్ 2012 లో వార్డెన్ గా పదోన్నతి పొంది, తిరిగి 2017లో గ్రేడ్ 1 పదోన్నతి పొంది ప్రస్తుతం అసిస్టెంట్ బీసీ వెల్ఫేర్ ఆఫీసర్ గా పనిచేస్తున్నారు. ఇదే తరహాలోనే కర్నూలు జిల్లాలో కూడా ఇద్దరు వర్కర్లుగా ఉద్యోగంలో చేరి ప్రస్తుతం అసిస్టెంట్ బీసీ వెల్ఫేర్ ఆఫీసర్లుగా పని చేస్తున్నారు. అయితే తాము సర్వీసులో సీనియర్ అయినప్పటికీ తమకు సర్వీసు రూల్స్ వర్తింపు చెయ్యకపోవడంతో 2008 నుండి ఈ ఏడాది జూలై 15 వరకు ఆవేదన చెందుతూ లోలోపలే కృంగిపోయారు. అయినా కూడా పోరాటాన్ని ఆపకుండా కొనసాగించారు. ఈ పోరాటాన్ని కూటమి ప్రభుత్వం క్షుణ్ణంగా పరిశీలించి ప్రీ మెట్రిక్ హాస్టల్ వార్డెన్లకు ఉన్న సర్వీస్ రూల్స్ జీవోను సవరణ చేస్తూ కాలేజ్ హాస్టల్ వార్డెన్లకు కూడా అవే సర్వీస్ రూల్స్ ను వర్తింపు చేస్తూ ప్రభుత్వం గత నెల 16న జీవో నెం 9ను విడుదల చేసింది. ప్రీ, పోస్ట్ మెట్రిక్ హాస్టల్ వార్డెన్లకు ఒకే సర్వీస్ రూల్స్ వర్తించనున్నాయి. బదిలీల్లో పోస్ట్ మెట్రిక్ హాస్టల్ నుండి ప్రీ మెట్రిక్ హాస్టల్ కు బదిలీ కావచ్చు. ప్రీ మెట్రిక్ హాస్టల్ నుండి పోస్ట్ మెట్రిక్ హాస్టల్ కు బదిలీ కోసం ఆప్షన్ ఇవ్వచ్చు. దీంతో కాలేజ్ హాస్టల్ వార్డెన్లు హర్షం వ్యక్తం చేస్తూ కూటమి ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలియజేశారు.

# జిల్లాకు కెనాల్స్ ద్వారా వచ్చే నీటిని త్రాగునీటికి ఉపయోగించాలి

**వ్యవసాయానికి ఉపయోగించరాదు: జిల్లా కలెక్టర్ ఓ ఆనంద్**



అధికారులతో మాట్లాడుతున్న జిల్లా కలెక్టర్ ఓ ఆనంద్

**అనంతపురం కలెక్టరేట్ ఆగస్టు 10 ప్రభాతవార్త**

అనంతపురం జిల్లాకు వివిధ కెనాల్స్ ద్వారా వచ్చే నీటిని నీటిని త్రాగునీటి అవసరాలకు మాత్రమే ఉపయోగించాలని, వ్యవసాయానికి ఉపయోగించరాదని జిల్లా కలెక్టర్ ఓ.ఆనంద్ సంబంధిత అధికారులకు సూచించారు. సోమవారం సాయంత్రం జిల్లా కలెక్టర్ ఓ.ఆనంద్ కలెక్టరేట్లోని మినీ కాన్ఫరెన్స్ హాల్ నందు వివిధ అంశాలపై సంబంధిత అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ వర్షాభావ పరిస్థితుల వల్ల జిల్లాలో తాగునీటి ఇబ్బందులు తలెత్తకుండా ఉండేందుకు హెచ్.ఎన్.ఎస్.ఎస్, హెచ్.ఎల్.సి వంటి వివిధ కెనాల్స్ ద్వారా వచ్చే నీటిని కేవలం త్రాగునీటి అవసరాలకు మాత్రమే ఉపయోగించాలని, వ్యవసాయానికి వాడరాదన్నారు. జిల్లాలో పంట వేసిన ప్రతి రైతు ఈపంట నమోదు చేసుకునే విధంగా వ్యవసాయ శాఖ అధికారులు, ఉద్యానవన విశాఖ అధికారులు రైతులకు పూర్తి అవగాహన కల్పించాలన్నారు. ఇందులో ముఖ్యంగా మున్సిపల్ కమిషనర్లు, మండల విద్యాశాఖ అధికారులు, పంచాయతీరాజ్ శాఖ తదితర శాఖలన్నీ తమ సిబ్బందితో ఐగాట్ కర్మయోగి కోర్సులు పూర్తి చేయించేటట్లు చూడాలని సిపిఓకు తెలిపారు. ఈ కార్యక్రమంలో పలు అంశాలపై జిల్లా కలెక్టర్ అధికారులకు కూలంకుశంగా వివరించి దిశా నిర్దేశం చేశారు.

# తాడిపత్రిలో హై టెన్షన్

- డీఎస్సీ అక్రమాలపై నిరసన కార్యక్రమం చేపట్టిన మాజీ ఎమ్మెల్యే కేతిరెడ్డి పెద్దారెడ్డి
- ఎమ్మెల్యే జెసి అశ్మిత్‌రెడ్డి ఆధ్వర్యంలో ఇంటింటికి తెలుగుదేశం కార్యక్రమం
- రెండు పార్టీలు ఒకేరోజు కార్యక్రమాలు చేస్తే శాంతిభద్రతల సమస్య ఉత్పన్నమవుతుందని పెద్దారెడ్డిని అడ్డుకున్న పోలీసులు
- వైఎస్ఆర్‌సిపి నాయకులు, పోలీసుల మధ్య తోపులాట

**తాడిపత్రిఅర్బన్, ఆగస్టు 10 ప్రభాతవార్త**

తాడిపత్రిలో మరొకసారి హై టెన్షన్ నెలకొంది. ఎమ్మెల్యే జె.సి అశ్మిత్‌రెడ్డి, మాజీ ఎమ్మెల్యే కేతిరెడ్డి పెద్దారెడ్డి పోటాపోటీన కార్యక్రమాలు నిర్వహించడానికి పిలుపునివ్వడంతో నియోజకవర్గం నుంచి రెండు పార్టీలకు చెందిన నాయకులు, కార్యకర్తలు భారీ ఎత్తున తాడిపత్రికి చేరుకోవడంతో పోలీసులు అలర్ట్ అయ్యారు. తాడిపత్రిలో మరో మారు పొలిటికల్ హీట్ నెలకొంది. ఎమ్మెల్యే జె.సి అశ్మిత్‌రెడ్డి ఆధ్వర్యంలో ఇంటింటికి తెలుగుదేశం కార్యక్రమం నిర్వహించాలని నియోజకవర్గంలో ఉన్న టిడిపి నాయకులు, కార్యకర్తలు తాడిపత్రిలోని జె.సి నివాసం వద్దకు చేరుకోవాలని ఆ పార్టీ కార్యాలయం పిలుపునిచ్చింది. సోమవారం నాడు మాజీ ఎమ్మెల్యే కేతిరెడ్డి పెద్దారెడ్డి ఆధ్వర్యంలో వైఎస్ఆర్‌సిపి రాష్ట్రవ్యాప్తంగా చేపడుతున్న డీఎస్సీ అక్రమాలపై చేస్తున్న కార్యక్రమాన్ని తలపెట్టడానికి నియోజకవర్గ వ్యాప్తంగా ఉన్న పార్టీ నాయకులు, కార్యకర్తలు తాడిపత్రికి చేరుకోవాలని పిలుపునిచ్చారు. రెండు పార్టీల వారు పోటాపోటీన కార్యక్రమాలు నిర్వహించడానికి ఏర్పాట్లు చేస్తుండడంతో పోలీసులు ఇరు పార్టీల వారికి అనుమతిని నిరాకరించారు. జిల్లా కేంద్రం నుంచి పెద్దఎత్తున పోలీసు అధికారులు, సిబ్బంది తాడిపత్రికి వచ్చారు. ఈ నేపథ్యంలో పెద్దారెడ్డి నివాసం వద్దకు పెద్ద ఎత్తున చేరుకున్న >>3



పెద్దారెడ్డిని అడ్డుకుంటున్న పోలీసులు

02ATP10_02ATP10.qxd 10-08-2026 PM 10:36 Page 1



## అంటూ వ్యాధులపై అవగాహన కార్యక్రమం

రాయదుర్గం టౌన్ ఆగస్టు 10, ప్రభాతవార్త



అవగాహన కార్యక్రమంలో గోవర్ధన్

సీజనల్ వ్యాధులపై అవగాహన కార్యక్రమంలో భాగంగా రాయదుర్గం నియోజకవర్గం లోని బొమ్మనల్ మండలం దేవగిరి గ్రామంలోని ఆర్.డి.టి కాలనీలో సీజనల్ వ్యాధులపై హెల్త్ అసిస్టెంట్ గోవర్ధన్ ఆధ్వర్యంలో సోమవారం ఆరోగ్య కార్యకర్తలు, అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ప్రస్తుత వర్షాకాలంలో ప్రబలుతున్న విష జ్వరాలు నివారణకై ప్రజల అప్రమత్తంగా ఉండాలని సూచించారు. మురికి కాలువల పూడిక, బ్లీచింగ్ పౌడర్, స్ప్రింగ్, నీటి నిలువ ఉండకుండా ఫ డ్రై డే పాటించాలన్నారు. ఈ కార్యక్రమంలో ఆశా వర్కర్ లక్ష్మీదేవి కాలనీ సంఘ సభ్యులు పాల్గొన్నారు.

## బ్రహ్మసముద్రంలో సిపిఐ జీపు జాత



జీపు జాతలు మాట్లాడుతున్న సిపిఐ జిల్లా కార్యదర్శి

బ్రహ్మసముద్రం ఆగస్టు 10 ప్రభాతవార్త

మండల కేంద్రంలో సిపిఐ జిల్లా కార్యదర్శి నారాయణస్వామి ఆధ్వర్యంలో సిపిఐ జీపు జాత కార్యక్రమం నిర్వహించారు ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి మాట్లాడుతూ కేంద్రంలో బిజెపి రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం అవలంబిస్తున్న తీరుకు నిరసనగా సెప్టెంబర్ 1న చలో ఢిల్లీ కార్యక్రమం జయప్రదం చేయాలని ప్రజలకు పిలుపునిచ్చారు బిజెపి పాలనలో రైతులు ఇబ్బందులకు గురవుతున్నారని ఎరువులు పురుగుల మందులు కొనే పరిస్థితిలో లేక రైతులు వ్యవసాయం చేయలేకపోతున్నారని అన్నారు రాష్ట్రంలో నిరుద్యోగం పెరిగిపోయిందని విద్యావంతులు ఉద్యోగాలు లేక ఇబ్బందులు పడుతుంటే రాష్ట్ర ప్రభుత్వం తనకు ఏమీ పట్టనట్టు వ్యవహరిస్తున్నదని మండిపడ్డారు కళ్యాణ్ దుర్గం నియోజకవర్గానికి 114 చెరువులకు హంద్రీనీవా నీరు ఇవ్వాలని ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేర్చాలని సారవంతమైన భూములు కలిగిన మన జిల్లాను సాగునీరు హంద్రీనీవా కాలువ ద్వారా పిల్ల కాలువలు మైక్రో డ్రిప్ ఇరిగేషన్ ద్వారా సాగునీరు అందించి రైతులకు గిట్టుబాటు ధర కల్పించి రైతులను ఆదుకోవాల్సిన ప్రభుత్వం చోద్యం చూడడం గమనార్హం రైతు కార్మిక దళిత మహిళ ఎదుర్కొంటున్న సమస్యలపై ఆగస్టు 1 నుండి 15 వరకు నియోజకవర్గాల్లో జిల్లా వ్యాప్తంగా జీపు జాతర నిర్వహించి ఆగస్టు 17న అనంతపురం జిల్లా కలెక్టర్ కార్యాలయం ముందు జరగబోవు ధర్నాలో వేలాది మంది పాల్గొని జయప్రదం చేయాలని భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ జిల్లా సమితి పిలుపునిచ్చిందని అన్నారు ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు సంజీవప్ప కళ్యాణదుర్గం నియోజకవర్గ కార్యదర్శి గోపాల్ నియోజకవర్గ సహాయ కార్యదర్శి నరసింహులు రాయదుర్గం కార్యదర్శి నాగార్జున మండల కార్యదర్శి నాగరాజు నాయక్ కళ్యాణ్ దుర్గం మండల కార్యదర్శి అంజనేయులు రైతు సంఘం నాయకులు తిప్పేస్వామి మండల సహాయ కార్యదర్శి రాంబాబు తదితరులు పాల్గొన్నారు.

## కృషి విజ్ఞాన కేంద్రం శాస్త్రవేతల పర్యటన

కుందుర్పి ఆగస్టు 10 ప్రభాతవార్త

వర్షభావం వల్ల ఖరీఫ్ 2025 లో వేసిన పంటలను ఎల్నినో ప్రభావం నుండి కాపాడుకోవడానికి మండల వ్యవసాయ అధికారి విజయ్ కుమార్ బత్తిని ఆధ్వర్యంలో కృషి విజ్ఞాన కేంద్రం, కళ్యాణదుర్గం శాస్త్రవేతలు మండలం లోని ఎనుములదొడ్డి, కరిగానపల్లి, అప్పిలేపల్లి, ఎర్రగుంట గ్రామాల్లో పర్యటించి రైతులతో సమావేశమై ఎల్నినో వర్షాభావ పరిస్థితుల్లో వేసిన పంటలను కాపాడుకోనేందుకు సూచనలు సలహాలు అందచేశారు. వరి పంట ఈ పరిస్థితిల్లో సాగుచేయకూడదని రైతులు అరుతడి, స్వల్పకాలిక పంటలైన మొక్కోజొన్న, పెసులు, ఉలవలు లాంటి పంటలు పండించాలని తెలిపారు. డా. హరిణీ పాడి రైతులకు వర్షాభావ పరిస్థితుల్లో చిన్న జీవాలకు, పాడి పశువులకు తక్కువ నీటితో పండించే పశుగ్రాస వివరాలను, వర్షభావ పరిస్థితుల్లో సంక్రమించే పలు వ్యాధుల టీకాల గురించి రైతులకు తెలియ చేసారు. కార్యక్రమం లో మండల వ్యవసాయాధికారి విజయ కుమార్ బత్తిని, వ్యవసాయ విస్తరణ అధికారి కులాశేఖర్ రెడ్డి, రైతు సేవా కేంద్రా సిబ్బంది కాశీమ్ పీరా, తిప్పేస్వామి, చరణ్, అరుణజ్యోతి, ఇందు, గ్రామ రైతులు పాల్గొన్నారు.

## లోకేష్ రాజీనామా కోరుతూ వైసిపి బైక్ ర్యాలీ

హిందూపురం ఆగస్టు 10 ప్రభాతవార్త



బైక్ ర్యాలీలో భారీగా కార్యకర్తలు

గతేడాది నిర్వహించిన మెగా డీఎస్సీ లో జరిగిన మనతో నిరుద్యోగులు తీవ్రంగా నష్టపోయారని ఇందుకు నైతిక బాధ్యత వహిస్తూ విద్యా శాఖ మంత్రి నారా లోకేష్ రాజీనామా చేయాలని వైఎస్ ఆర్ కాంగ్రెస్ పార్టీ అసెంబ్లీ ఇన్చార్జ్ దీపిక వేణురెడ్డి డిమాండ్ చేశారు. సోమవారం హిందూపురంలో పెద్ద సంఖ్యలో కార్యకర్తలు తరలివచ్చి బైక్ ర్యాలీ నిర్వహించారు. డీఎస్సీ లో అవకతవకలు జరిగాయని వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర వ్యాప్త ఆందోళనలకు పిలుపిచ్చిన క్రమంలో హిందూపురంలో మూడు రోజులపాటు రిలే దీక్షలు జరిగాయి. ఈ క్రమంలో పట్టణంలోని పెనుగొండ ప్రధాన రహదారిలో బైక్ ర్యాలీ చేపట్టారు దీపిక మాట్లాడుతూ ఇప్పటికైనా అర్హులైన నిరుద్యోగ యువకులకు టీచర్ పోస్టులు ఇవ్వాలని కోరారు. కార్యక్రమంలో హిందూపురం అర్బన్, రూరల్, లేపాక్షి, చిలమత్తూరు ప్రాంతాలకు చెందిన పార్టీ శ్రేణులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## చిన్నారి వైద్యం కు విలేకరుల ఆర్థిక సాయం



చిన్నారి వైద్యంకు ఆర్థిక సహాయం అందిస్తున్న విలేకరులు

డి.హిరెహాళ్ ఆగస్టు 10 ప్రభాతవార్త

చిన్నారి జీవన్ ప్రీత్ వైద్యం కోసం మానవతా దృక్పథంతో డి.హిరెహాళ్ మండలంకు చెంది న విలేకరులు తమ వంతు ఆర్థిక సహాయాన్ని అందించి మానవత్వాన్ని చాటుకున్నారు. సోమవారం డి.హిరెహాళ్ మండలం సోమలాపురం గ్రామం చిన్నారి స్వగృహం కు వెళ్లి అనారోగ్యంతో బాధపడుతున్న చిన్నారి తల్లి వీణకుమారి ని కలుసుకొని చిన్నారి ఆరోగ్య పరిస్థితులను విచారించారు. అనంతరం డి.హిరెహాళ్ మండలం ప్రింట్ మీడియా విలేకరులం తోపాటు మరో ఇద్దరు ఎలక్ట్రానిక్ మీడియా విలేకరులు అందించిన రూ.5,000లు ఆర్థిక సహాయం అందించి చిన్నారి కుటుంబసభ్యులకు ధైర్యం చెప్పారు. ఆర్థిక సాయం అందించిన విలేకరుల సూచనల మేరకు వార్త దినపత్రిక మల్లయ్య, మనం పత్రిక విలేఖరి బసవరాజు చిన్నారి తల్లికి డబ్బు అందించగ ఆ చిన్నారి తల్లి మాట్లాడుతూ తమ కుమారుడి వైద్యం కోసం తమ వంతు ఆర్థిక సహాయం అందించిన విలేకరులందరికీ ధన్యవాదాలు తెలుపుతూ కృతజ్ఞతలు తెలిపారు.

## రోడ్డుపై మురుగునీటి మడుగులు
## అధికారుల నిర్లక్ష్యానికి నిదర్శనం

ప్రజల రాకపోకలకు తీవ్ర ఇబ్బందులు
పట్టించుకోని సంబంధిత అధికారులు



గ్రామ సచివాలయం ముందు నిత్యం ప్రవహిస్తున్న నీరు

శెట్టూరు ఆగస్టు 10 ప్రభాతవార్త

మండల కేంద్రంలోని స్థానిక గ్రామ సచివాలయానికి సమీపాన ప్రధాన రహదారిలో పారిశుధ్య పరిస్థితులు అధ్వానంగా మారుతున్నాయి. తాజాగా తీసిన ఈ చిత్రంలో రోడ్డుపై పెద్దఎత్తున మురుగునీరు నిలిచిపోయి, బురదమయంగా మారిన పరిస్థితి స్పష్టంగా కనిపిస్తోంది. నీరు నిలిచిపోవడంతో దోమలు వృద్ధి చెందే అవకాశం ఉండటంతో పాటు, పరిసర ప్రాంతాల్లో అపరిశుభ్ర వాతావరణం నెలకొంటోందని స్థానికులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ప్రతిరోజూ ప్రజలు, ద్విచక్ర వాహనదారులు రాకపోకలు సాగించే ప్రాంతంలోనే ఈ దుస్థితి నెలకొన్నా సంబంధిత అధికారులు సమస్యను పరిష్కరించడంలో నిర్లక్ష్యం వహిస్తున్నారనే విమర్శలు వినిపిస్తున్నాయి. వర్షపు నీరు, మురుగునీరు సక్రమంగా వెళ్లేందుకు డ్రైనేజీ వ్యవస్థను మెరుగుపరచాల్సిన అవసరం ఉన్నప్పటికీ, ఇప్పటివరకు శాశ్వత పరిష్కారం చూపలేదని స్థానికులు వాపోతున్నారు. ప్రజారోగ్యానికి ముప్పు ఏర్పడకముందే అధికారులు స్పందించి నిల్వ ఉన్న మురుగునీటిని తొలగించి, డ్రైనేజీ సమస్యకు శాశ్వత పరిష్కారం చూపాలని స్థానికులు కోరుతున్నారు.

## ప్రతి కుటుంబానికి అండగా సీఎం సహాయనిధి పథకం

ప్రజల సంక్షేమమే లక్ష్యం : ఎమ్మెల్యే రాజు
అనారోగ్య బాధితులకు సీఎం సహాయనిధి చెక్కులు అందజేత

మడకశిర టౌన్ ఆగస్టు 10 ప్రభాతవార్త



చెక్కులను అందజేస్తున్న దృశ్యం

మడకశిర నియోజకవర్గంలో అనారోగ్యంతో బాధపడుతున్న పేద, బడుగు, బలహీన వర్గాల ప్రజలకు ముఖ్యమంత్రి సహాయనిధి అండగా నిలుస్తోందని సత్యసాయి జిల్లా అధ్యక్షులు, టిటిడి బోర్డు మెంబర్, ఎమ్మెల్యే రాజు, మాజీ ఎమ్మెల్సీ గుండుమల తిప్పేస్వామిలు అన్నారు. సోమవారం పట్టణంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో 111మంది అనారోగ్య బాధితులకు మొత్తం రూ.44.80 విలువైన సీఎం సహాయనిధి చెక్కులను ఎమ్మెల్యే, మాజీ ఎమ్మెల్సీ చేతుల మీదుగా పంపిణీ చేశారు. చెక్కులు అందుకున్న బాధిత కుటుంబాలకు ప్రతి ఒక్కరికి భోజనం వడ్డించి వారితో ఎమ్మెల్యే మాట్లాడి వారి ఆరోగ్య పరిస్థితులను అడిగి తెలుసుకున్నారు. ఎమ్మెల్యే రాజు, మాజీ ఎమ్మెల్సీ గుండమల తిప్పేస్వామి మాట్లాడుతూ : పేద ప్రజలు అనారోగ్యంతో ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్న సమస్యలను దృష్టిలో ఉంచుకుని ముఖ్యమంత్రి సహాయనిధి పథకాన్ని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ బాబు లు లబ్ధిదారులకు అందజేస్తూ వస్తున్నారన్నారు. ఈ కార్యక్రమంలో లబ్ధిదారులు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా గంగా పూజ

అగళి, ఆగస్టు 10 ప్రభాతవార్త



గంగా పూజ నిర్వహిస్తున్న పురోహితులు

మండల కేంద్రమైన అగళిలో వెలసిన పురాతన మారెమ్మదేవత జాతర వేడుకలను రెండు రోజుల పాటు ఘనంగా నిర్వహించడానికి ముస్తాబు చేశారు. సోమవారం రోజు గంగా పూజతో కార్యక్రమాన్ని ప్రారంభించారు. 12 కైవాడస్తుల సహకారంతో మేళతాళాలతో, డప్పు వాయిద్యాలతో పవిత్రంగా గంగా పూజను శంకరేశరస్వామి దేవాలయం వద్ద



మారెమ్మ దేవాలయాన్ని అలంకరించిన దృశ్యం

పురోహితులు సుబ్రహ్మణ్య శాస్త్రి సీతారామశాస్త్రి మంత్రోచ్ఛారణలతో గంగా పూజ నిర్వహించారు. గ్రామ కరణం ప్రకాష్ గౌడ్‌లు, దేవరాజు దొడ్డ రంగయ్య గౌడ్ల ఆధ్వర్యంలో గంగా పూజ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. మారమ్మ దేవాలయాన్ని రంగు రంగు పూలతో విద్యుత్ దీపాలతో చూడముచ్చటగా అలంకరించారు.

## వేద మంత్రములతో వరుణ యాగం



బెలుగుప్ప ఆగస్టు 10 ప్రభాతవార్త

బెలుగుప్ప మండల కేంద్రంలో శ్రీ రామేశ్వర ఆలయంలో 10వ తేదీ సోమవారం వరుణ యాగం నిర్వహించారు గ్రామ పెద్దలు భక్తులు ఆలయ కమిటీ సభ్యులు ఆధ్వర్యంలో వేద మంత్ర ఉచ్చరణ హోమములతో వరుణ్యాగమును ప్రారంభించారు దక్షిణ భారతదేశ ప్రఖ్యాత మహి మాన్విత మరకత లింగ ప్రతిష్ట త శ్రీరామేశ్వర ఆలయంలో నందు లోక కళ్యాణం వరుణ దేవునితో ప్రసన్నత కొరకు 11 మంది వేద పండితులతో ఉదయం 8 గంటల నుండి పవిత్ర మంత్ర ఉచ్చరణలతో వరుణ యాగం నిర్వహించారు శివ భక్తులు గ్రామస్తులు బెలుగుప్ప పరిసర గ్రామాల ప్రజలు పాల్గొని సకాలంలో వర్షాలు కురిసే పంటలు సమృద్ధిగా ప్రజలు సుభిక్షంగా ఉండుటకై పరమేశ్వరుని శుద్దోదకముతో అభిషేకించి ప్రార్థింతురని మనవి హోమములు పూజలు జపాలుఅభిషేకాలు వేద పండితులు శ్రీ సుంకేసుల సత్యనారాయణ రావు సత్యనారాయణ రావు వారి బృందం చే నిర్వహించారు గణపతి పూజ గోపూజ గంగ పూజ వాచకము నాంది నవగ్రహారాధన కలశ స్థాపన మహన్యాస పారాయణం వరుణ జపము అరుణ పారాయణం వర్ధన్య జపము మహాన్యాస పూర్వక ఏకాదశ వార రుద్రాభిషేకం పూజలు నిర్వహించారు 11 మంది వేద పండితులచే 11సార్లు రుద్రంతో అభిషేకాలను నిర్వహించారు అందులో భాగంగా నీటి బిందువులతో శివలింగంపై కి తేలే వరకు బిందులతో స్నానాభిషేకం నిర్వహించారు అందరికీ తీర్థ ప్రసాదాలను ఆలయ కమిటీ సభ్యులు అందజేశారు అధిక సంఖ్యలో శివ భక్తులు రైతులు ప్రజలు ఇతర గ్రామాలను కూడా స్వామి దర్శనాన్ని చేసుకొన్నారు.

## డీఎస్సీ అక్రమాలపై వైసీపీ భారీ ర్యాలీ

లోకేష్‌కు విద్యాశాఖ నిర్వహణ చేతకాకపోతే రాజీనామా చేయాలి : కళ్యాణదుర్గం వైసీపీ సమన్వయకర్త తలారి రంగయ్య



డీఎస్సీ అక్రమాలపై భారీ ర్యాలీ నిర్వహిస్తున్న దృశ్యం

కళ్యాణదుర్గం, ఆగస్టు 10, ప్రభాతవార్త

కూటమి ప్రభుత్వ హయాంలో డీఎస్సీ నియామక ప్రక్రియలో అక్రమాలు చోటుచేసుకున్నాయంటూ వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో కళ్యాణదుర్గంలో సోమవారం భారీ నిరసన ర్యాలీ నిర్వహించారు. డీఎస్సీ అభ్యర్థులకు న్యాయం చేయాలని, నియామక ప్రక్రియపై సమగ్ర విచారణ చేపట్టాలని డిమాండ్ చేస్తూ పార్టీ కార్యాలయం నుంచి ఆర్డీవో కార్యాలయం వరకు ర్యాలీ చేపట్టారు. అనంతరం కళ్యాణదుర్గం ఆర్డీవోకు వినతిపత్రం సమర్పించారు. కార్యక్రమానికి వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ కళ్యాణదుర్గం నియోజకవర్గ సమన్వయకర్త, మాజీ ఎంపీ తలారి రంగయ్య, పార్టీ సీఈసీ సభ్యులు మాదినేని ఉమామహేశ్వర నాయుడు ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా తలారి రంగయ్య మాట్లాడుతూ.. డీఎస్సీ



ఆర్డిఓకు వినతిపత్రం అందజేస్తున్న దృశ్యం

కోసం సంవత్సరాల తరబడి కష్టపడి చదివిన నిరుద్యోగులకు అన్యాయం జరిగేలా నియామక ప్రక్రియను ప్రభుత్వం నిర్వహించిందని ఆరోపించారు. అర్హత ఉన్న అభ్యర్థులకు అన్యాయం చేసి, అర్హత లేని వారికి కొలువులు కట్టబెట్టేలా పెద్ద కుట్ర జరిగిందని విమర్శించారు. విద్యాశాఖపై మంత్రి లోకేష్‌కు పట్టు లేకపోతే బాధ్యతల నుంచి తప్పుకోవాలని తలారి రంగయ్య డిమాండ్ చేశారు. నిరుద్యోగుల భవిష్యత్తుతో ప్రభుత్వం చెలగాటం ఆడటం సరికాదన్నారు. డీఎస్సీ నియామకాల్లో వచ్చిన ఆరోపణలపై ప్రభుత్వం పారదర్శకంగా వ్యవహరించి, సమగ్ర విచారణ జరిపి బాధిత అభ్యర్థులకు న్యాయం చేయాలని కోరారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత నిరుద్యోగులకు ఇచ్చిన హామీలను అమలు చేయడంలో విఫలమైందని వైసీపీ నాయకులు విమర్శించారు. డీఎస్సీ వ్యవహారంలో ప్రభుత్వం స్పష్టమైన సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు మాట్లాడుతూ.. డీఎస్సీ అభ్యర్థుల సమస్యల పరిష్కారం కోసం రాజకీయాలకు అతీతంగా పోరాటాన్ని కొనసాగిస్తామని తెలిపారు. ప్రభుత్వం స్పందించకపోతే ఆందోళనలను మరింత ఉధృతం చేస్తామని హెచ్చరించారు. ర్యాలీలో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, డీఎస్సీ అభ్యర్థులు, నిరుద్యోగులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## మద్యం సేవించి వాహనాలు నడిపితే చర్యలు తప్పవు

రొళ్ల ఆగస్ట్ 10 ప్రభాతవార్త



ఎస్ఐ నరసింహుడు

మద్యం సేవించి వాహనం నడిపిన వ్యక్తికి రూ.10 వేలు జరిమానా పడింది. రొళ్ల మండలంలో మద్యం సేవించి నాలుగు చక్రాల వాహనం నడిపిన కర్ణాటక శిరాకు చెందిన శ్రీహరిబాబు వ్యక్తి మీద డ్రంక్ అండ్ డ్రైవ్ కేసు నమోదయింది. ఆ వ్యక్తిని సోమవారం మడకశిర జె ఎఫ్ సిఎం కోర్టు వారి మందు హాజరు పరచగా జడ్జి రూ. 10వేలు జరిమానా విధించినట్లు ఎస్ఐ నరసింహుడు తెలిపారు. మండల ప్రజలు మద్యం సేవించి వాహనాలు నడిపి పట్టుబడితే వారికి జరిమానాతో పాటు వారి డ్రైవింగ్ లైసెన్స్ క్యాన్సల్ చేస్తామని హెచ్చరించారు.

## ఐదుగురు దారి దోపిడీ దొంగలు అరెస్ట్

రెండు ద్విచక్ర వాహనాలు, మొబైల్ ఫోన్లు స్వాధీనం
అక్రమాలకు పాల్పడితే ఎంతటి వారి కైనా శిక్షలు తప్పవు
సీఐ జనార్ధన్, ఎస్సై నరేంద్రలు హెచ్చరిక

నిందితుల వివరాలు వెల్లడిస్తున్న సీఐ జనార్ధన్, ఎస్ఐ నరేంద్రలు



లేపాక్షి, ఆగస్టు 10 ప్రభాతవార్త

లేపాక్షి మండల పరిధిలోని సిరి వరం సమీపంలో దారి దోపిడీకి పాల్పడిన ఐదుగురు యువకులను అరెస్టు చేసి నట్లు హిందూపురం రూరల్ సిఐ జనార్ధన్, లేపాక్షి ఎస్ఐ నరేంద్రలు పేర్కొన్నారు. వారు తెలిపిన మేరకు వివరాలు ఇలా ఉన్నాయి. గత నెల 25న రాత్రి 7 గంటల సమయంలో సిరివరం మానేపల్లి చెరువు కింద రహదారిలో షామీర్ అనే వ్యక్తిని బెదిరించి 4200 నగదు తో పాటు అతని దగ్గర ఉన్న మొబైల్ ఫోన్ ను బెదిరించి దొంగలించుకువెళ్లారు. నాటినుండి దారి దోపిడీదారులపై లేపాక్షి ఎస్ఐ నరేంద్ర ఆధ్వర్యంలో తీవ్రంగా గాలింపు చర్యలు జరిగాయన్నారు. సోమవా రం దారి దోపిడీకి పాల్పడిన కొండూరుకు చెందిన ఆదినారాయణ(19), లేపాక్షి కి చెందిన సింహాద్రి(19), కర్ణాటక చించనపల్లికి చెందిన మంజునా థ్(21), డిపాళ్యం కు చెందిన రాజేష్ (26), దారి నాయకన పాల్యం కు చెందిన దినేష్ అనే ఐదుగురు యువకులతో పాటు రెండు ద్విచక్ర వాహనాల ను స్వాధీనం చేసుకున్నామన్నారు. ఈ ఐదుగురు నిందితులు జల్సాలకు అలవాటు పడి డబ్బుల కోసం ఒంటరిగా వెళుతున్న వ్యక్తులను లక్ష్యంగా చేసుకుని దాడులు చేసి దోపిడీకి పాలు పలుకునట్లు వారు తెలిపారు. నిందితులను కోర్టులో హాజరపరుస్తున్నట్లు వారు తెలిపారు. ఇలాంటి నేరాలకు పాల్పడిన చట్ట ప్రకారం శిక్షలు తప్పవని వారు హెచ్చరించారు.

## నేటి లోపు అతిథి అధ్యాపక పోస్టుకు
## దరఖాస్తు ఆహ్వానం

అమరాపురం ఆగస్టు 10 ప్రభాతవార్త



కళాశాల ప్రిన్సిపాల్

అమరాపురం ప్రభుత్వ జూనియర్ కళాశాల యందు నేడు అనగా మంగళవారం సాయంత్రంలోపు జూనియర్ కళాశాల కార్యాలయము నందు ఫిజిక్స్ అతిథి అధ్యాపక పోస్టుకు దరఖాస్తు చేసుకోవడానికి అవకాశం కల్పించినట్లు అమరాపురం ప్రభుత్వ జూనియర్ కళాశా ల ప్రిన్సిపాల్ ఎస్ రామకృష్ణ నాయక్ సోమవారం పత్రిక ప్రకటన ద్వారా తెలిపారు. అతిథి అధ్యాపక పోస్టుకు దరఖాస్తు దరఖాస్తు చేసుకునే అభ్యర్థులు ఎంఎస్సీ ఫిజిక్స్ నందు కనీసం 55 శాతం మార్కులతో ఉత్తీర్ణత సాధించి ఉండాలని ఆయన పేర్కొన్నారు. దరఖాస్తుతో పాటు విద్యార్హతలకు సంబంధించిన రికార్డులను నేటిలోపు జూనియర్ కళాశాల కార్యాలయం నందు అందజేయాల్సి ఉంటుందని ఆయన సూచించారు.

## త్రైత సిద్ధాంత భగవద్గీత పల్లె పల్లె ప్రచారం



భగవద్గీత ప్రచారం చేస్తున్న సభ్యులు

కనేకల్లు ఆగస్టు 10 ప్రభాతవార్త

త్రైత సిద్ధాంత ఆదికర్త శ్రీశ్రీశ్రీ ఆచార్య ప్రబోధానంద యోగీశ్వరుల స్వామి వారి దివ్య ఆశీస్సులతో సెప్టెంబర్ 4 వ తేదీన రానున్న శ్రీకృష్ణ జన్మాష్టమి పండుగ ను పురస్కరించుకొని సోమవారం త్రైతసిద్ధాంత ప్రబోధసేవాసమితి ఇందూజ్ఞానవేదిక కళ్యాణదుర్గం కమిటీ సభ్యుల ఆధ్వర్యంలో కణేకల్లు మండలంలోని నల్లంపల్లి, గోపాలపురం గ్రామాల్లో త్రైత సిద్ధాంత ఆధ్యాత్మిక గ్రంథముల ఇందూ ధర్మ ప్రచారము ఇంటింటా నిర్వహించారు. శ్రీకృష్ణ భగవానుడి కి మాత్రమే ఊరేగింపు చేయాలి దేవుడే అవతరించి ఒక మనిషిగా జన్మిస్తే ఆయనను భగవంతుడు అని అంటాము అలాంటి భగవంతుడే శ్రీకృష్ణుడు, ఆయనను మాత్రమే అందరూ దైవం గా గుర్తించాలి అని ఊరి లోని వారందరికీ తెలియపరిచారు. ఊరేగింపు కార్యక్రమం చేయడం జరుగుతుంది అని, పూర్వం శ్రీ కృష్ణాష్టమి 11 రోజుల పాటు చేసేవారు చివరిగా చవితి రోజున ఊరేగింపు చేసి ముగించేవారు. అని ప్రబోధ సేవా సమితి సభ్యులు తెలిపారు. శ్రీ కృష్ణ పరమాత్మ ఊరేగింపు చేసిన గ్రామంలో ప్రకృతి వైపరీత్యాలు, రోగ బాధలు ప్రజలకు ఉండవు అని పూర్వం చెప్పేవారు అన్నారు. కార్యక్రమంలో త్రైత సిద్ధాంతం ప్రబోధ సమితిఇందూ జ్ఞాన వేదిక కళ్యాణ దుర్గం కమిటీ అధ్యక్షుడు, సభ్యులు మేఘరాజు రామ్మోహన్ రెడ్డి, సుధానంద,. తిమ్మరాజు, మాదేవి, కమలమ్మ, మోహనమ్మ, సుష్మ తదితరులు పాల్గొన్నారు.

## పాఠశాల సమయంలో టీచర్ల వ్యాపారాలు...
## టీసీకి హుండీలో చందాలు !

- ఎమ్మెల్యే బాలకృష్ణ పిఏకు పిడిఎస్‌యు వినతి
- హెచ్ఎం, ఎంఈఓలతో మాట్లాడి విచారణకు ఆదేశం



ఎమ్మెల్యే పిఏకు వినతిపత్రం ఇస్తున్న పిడిఎస్‌యు విద్యార్థి సంఘం నాయకులు

చిలమత్తూరు, ఆగస్టు 10 ప్రభాతవార్త

విద్యార్థుల భవిష్యత్తును తీర్చిదిద్దాల్సిన ఉపాధ్యాయులే పాఠశాల వేళల్లో సొంత వ్యాపారాలు చేసుకుంటున్నారంటూ చిలమత్తూరు శ్రీపొట్టి శ్రీరాములు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఉపాధ్యాయులపై తీవ్ర ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. పాఠశాలలో పనిచేస్తున్న ఇద్దరు ఉపాధ్యాయులు బోధన సమయాన్ని పక్కనపెట్టి, ఫోన్ల ద్వారా ఒకరు చిట్టీల వ్యాపారం, మరొకరు రియల్ ఎస్టేట్ లావాదేవీలు సాగిస్తున్నారని పిడిఎస్‌యు జిల్లా కమిటీ సభ్యుడు జగదీష్ ఆరోపించారు. దీనివల్ల విద్యార్థులకు అందాల్సిన విలువైన బోధనా సమయం తీవ్రంగా దెబ్బతింటోందని ఆందోళన వ్యక్తం చేశారు. అంతేకాకుండా, విద్యార్థులకు టీసీ జారీ చేయాలంటే పాఠశాలలోని హుండీలో బలవంతంగా డబ్బులు వేయించుకుంటున్నారని తెలిపారు. ఈ విషయమై స్థానిక ఎమ్మెల్యే నందమూరి బాలకృష్ణ వ్యక్తిగత కార్యదర్శి వీరయ్యకు ప్రత్యేక గ్రీవెన్స్‌లో నాయకులు వినతిపత్రం అందజేశారు. వినతిపత్రం స్వీకరించిన పిఏ వీరయ్య తక్షణమే స్పందించారు. అప్పటికప్పుడు పాఠశాల ప్రధానోపాధ్యాయురాలుకు ఫోన్ చేసి ఆరోపణల వివరాలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం మండల విద్యాశాఖ అధికారితో మాట్లాడి, ఈ ఘటనపై సమగ్ర విచారణ జరిపి తగిన చర్యలు తీసుకోవాలని సూచించారు.

## మహిళకు సిఎం సహాయ నిధి మంజూరు



ఎంఎల్ఏ, మాజీ ఎంఎల్సీ లకు కృతజ్ఞతలు తెలుపుతున్న దృశ్యం

గుడిబండ ఆగస్టు 10 ప్రభాతవార్త

మండల పరిధిలోని కెకె పాళ్యం గ్రామానికి చెందిన మహాలక్ష్మి అనారోగ్యంతో బాధపడుతూ ఆసుపత్రిలో చికిత్స పొందారు. చికిత్సకు అయిన ఖర్చులో భాగంగా ముఖ్యమంత్రి సహాయ నిధి నుంచి 2.20 లక్షల ఆర్థిక సాయం మంజూరైంది. అనారోగ్యం నుంచి కోలుకున్న అనంతరం సీఎం సహాయ నిధి ద్వారా అందిన ఆర్థిక సహాయంపై మహాలక్ష్మి,ఆమె కుమారుడు చంద్రశేఖర్ హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, మంత్రి నారా లోకేష్, మడకశిర ఎమ్మెల్యే ఎం.ఎస్. రాజు, మాజీ ఎమ్మెల్సీ గుండుమల తిప్పేస్వామి, రాష్ట్ర బాలల హక్కుల పరిరక్షణ కమిషన్ సభ్యులు డాక్టర్ డి. శ్రీనివాసమూర్తి లకు కృతజ్ఞతలు తెలిపారు.ఆపదలో ఉన్న పేద కుటుంబాలకు ముఖ్యమంత్రి సహాయ నిధి ఎంతో అండగా నిలుస్తోందని వారు పేర్కొన్నారు.

## ఆంగ్ల అధ్యాపకుల నియామక
## దరఖాస్తు ఆహ్వానం

రాయదుర్గం, టౌన్ ఆగస్టు 10 ప్రభాతవార్త

పట్టణంలోని ప్రభుత్వ బాలిక జూనియర్ కళాశాలలో ఇంగ్లీష్ సబ్జెక్ట్ బోధన చేయు అధ్యాపకులకు ఉద్యోగ నియామకాలు నిర్వహించినట్లు కళాశాల ప్రిన్సిపల్ విజయభాస్కర్ సోమవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఆసక్తిగల అభ్యర్థులు తమ బయోడేటాను, సంబంధిత సర్టిఫికెట్లతో పాటు కనీసం ఎం ఏ ఇంగ్లీష్ లో 55 ఉత్తీర్ణత సాధించిన అభ్యర్థులకు అవకాశం కల్పించినట్లు ఆయన తెలిపారు. ఈ నెల 12వ తేదీ 5 గంటల లోగా దరఖాస్తులు అందించాలని పేర్కొన్నారు. 13వ తేదీ గురువారం ఇంటర్వ్యూలు నిర్వహిస్తున్నట్లు వివరించారు.

## 12న అతిథి అధ్యాపక పోస్టుకు స్పాట్ డెమో, ఇంటర్వ్యూ

ధర్మవరంటౌన్, ఆగస్టు 10 ప్రభాతవార్త

ధర్మవరం ప్రభుత్వ బాలుర జూనియర్ కళాశాలలో ఖాళీగా ఉన్న ఎంఎల్టీ కోర్సుకు సంబంధించి అతిథి అధ్యాపక పోస్టు భర్తీకి ఈనెల 12న స్పాట్ డెమో, ఇంటర్వ్యూ నిర్వహించనున్నట్లు కళాశాల ప్రిన్సిపల్ ప్రశాంతి సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు.సంబంధిత సబ్జెక్టు బయోకెమిస్ట్రీలో పోస్టుగ్రాడ్యుయేషన్‌లో కనీసం 50 శాతం మార్కులు సాధించిన అభ్యర్థులు ఈ పోస్టుకు అర్హులని పేర్కొన్నారు. అర్హత కలిగిన అభ్యర్థులు తమ విద్యార్హతలు, బోధన అనుభవం, ఇతర సంబంధిత ధ్రువపత్రాల ఒరిజినల్స్‌తో నేరుగా కళాశాలకు హాజరై స్పాట్ డెమో, ఇంటర్వ్యూలో పాల్గొనాలని సూచించారు. ఈనెల 12న ఉదయం 10 గంటలకు ప్రభుత్వ బాలుర జూనియర్ కళాశాలలో స్పాట్ డెమో, ఇంటర్వ్యూ నిర్వహించనున్నట్లు ప్రిన్సిపల్ తెలిపారు. అర్హత కలిగిన అభ్యర్థులు నిర్ణీత సమయానికి హాజరు కావాలని కోరారు.

# సిబిఐ విచారణ జరిపించాలి.. లోకేష్ రాజీనామా చేయాలి

## - పామిడిలో వైసీపీ నిరసన ర్యాలీ



నిరసన ర్యాలీ చేస్తున్న వైసీపీ నాయకులు.

**పామిడి, ఆగస్టు 10 ప్రభాతవార్త**

డిఎస్సీ నియామకాల వ్యవహారంపై సిబిఐతో సమగ్ర విచారణ జరిపించాలని, నైతికబాధ్యత వహిస్తూ విద్యాశాఖమంత్రి లోకేష్ రాజీనామా చేయాలని వైసీపీ పట్టణకన్వీనర్ నాగూర్ఈశ్వర్‌రెడ్డి, సీనియర్ నాయకులు చుక్కలూరు రామకృష్ణారెడ్డి, బైపిరెడ్డి, విద్యార్థి విభాగం నియోజకవర్గ అధ్యక్షులు నక్కా నారప్ప డిమాండ్ చేశారు. రాష్ట్ర వ్యాప్తింగా కూటమి ప్రభుత్వ వైఫల్యాలను ఎండగడుతూ వైసీపీ ఆందోళనలను తీవ్రతరం చేస్తున్న నేపధ్యంలో సోమవారం ఆపార్టీ శ్రేణులు పట్టణంలో నిరసన ర్యాలీ చేపట్టి వైఎస్ఆర్ విగ్రహానికి నివాళులు అర్పించారు. ఎన్నికల మేనిఫెస్టోలో ఏడాదికి 4 లక్షల చొప్పున 5ఏళ్ళలో 20 లక్షల ఉద్యోగాలు ఇస్తామని ప్రకటించిన చంద్రబాబు, లోకేషలు ఇప్పటివరకూ ఎన్ని ఉద్యోగాలు ఇచ్చారో.. చెప్పాలని ప్రశ్నించారు.



వైఎస్ఆర్ విగ్రహానికి నివాళులు అర్పిస్తున్న వైసీపీ నాయకులు

కూటమిప్రభుత్వం అధికారాన్ని చేపట్టిన వెంటనే వైసీపీ హాయంలో విడుదల చేసిన నోటిఫికేషన్‌ను రద్దు చేసి హడావిడిగా నూతనంగా నోటిఫికేషన్‌ను విడుదల చేసి నియామక ప్రక్రియలో నిబంధనలను ఉల్లంఘించి అక్రమాలకు పాల్పడ్డారని ధ్వజమెత్తారు. డిఎస్సీలో జరిగిన అక్రమాలపై సిబిఐ విచారణ జరిపించి, సంబందిత మంత్రి లోకేష్ రాజీనామా చేసేవరకూ ఆందోళన కార్యక్రమాలను మరింత ఉధృతంచేస్తామని హెచ్చరించారు. ఈకార్యక్రమం లో పట్టణ ఉపాధ్యక్షులు తుల్లాబాయ్, సల్లావుద్దీన్, ఆబూసాలెహ్, ఎస్సీ సెల్ జిల్లా ప్రధాన కార్యదర్శి సాకే ఓబులేసు, యువజన విభాగం జిల్లా ప్రధాన కార్యదర్శి సూరి, బిసి సెల్ జిల్లా ప్రధాన కార్యదర్శి రామచంద్ర, నాయకులు మహేశ్వర్‌రెడ్డి, నక్కా ఓబులేసు, మాజీ సర్పంచులు నారాయణస్వామి, నాగేశ్వర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

**నాయకుల మద్య సమన్వయ లోపం.. శ్రేణుల్లో తగ్గిన ఉత్సాహం**

వైసీపీలో నాయకుల మద్య సమన్వయ లోపం కారణంగా ఆపార్టీ శ్రేణుల్లో ఉత్సాహం తగ్గిందన్న అభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి. డిఎస్సీలో జరిగిన అక్రమాలపై నిరసన కార్యక్రమాలను చేపట్టాలని వైసీపీ అధిష్టానం ఆదేశించటంతో పామిడిలో జరిగిన నిరసన కార్యక్రమానికి కేవలం పదుల సంఖ్యలోనే శ్రేణులు హాజరవ్వటమే అందుకు నిదర్శనం అని పలువురు వాఖ్యానిస్తుండటం గమనార్హం. వైసీపీకి బలమైన ఓటుబ్యాంకు ఉన్నటువంటి పామిడి మండలంలో ఆపార్టీ అధికారాన్ని కోల్పోయాక ఇటీవల జరిగిన సంఘనల కారణంగా కార్యక్రమాలకు శ్రేణులు క్రమంగా దూరం అవుతున్నారని ఇది దేనికి సంకేతమో అంతుపట్టని విధంగా తయారైందని ఆపార్టీలోని సీనియర్లు పట్టణంలోని పలుచోట్ల చర్చించుకుంటుండటం కొసమెరుపు. పార్టీ పదవులు, అనేకరకరకాల అనుబందకమిటీల పదవులను శ్రేణులకు అధిష్టానం కట్టబెట్టింది. అయితే గ్రామపంచాయతీల మాజీ సర్పంచులు, మాజీ ఎంపీటీసీలు, గ్రామాల నాయకగణం, పార్టీ పదవులు, అనుబంద కమిటీల్లో పదవులను పొందిన వారంతా కనీసం వారొక్కరూ లేదా వారి వెంట ఇద్దరు వచ్చినప్పటికీ అటు పార్టీ ఇటు నిరసన కార్యక్రమాలు కిక్కిరిసిపోతాయి. మరి వారంతా ఎందుకు హాజరు కావటం లేదన్నది ప్రశ్నార్థకంగా మారిందని పరిస్థితి ఇలానే కొనసాగుతే రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో పార్టీ ఉనికిని ఎలా చాటుతారన్నది పలువురి వాదన. ఇప్పటికైనా పార్టీ అధిష్టానం, జిల్లా బాద్యులు, నియోజకవర్గ సమన్వయకర్త పార్టీకి దూరం అవతున్న శ్రేణుందరినీ ఒకేతాటిపైకి తీసుకొచ్చి తిరిగి పూర్వవైభవాన్ని తీసుకురావాల్సిన అవసరం ఎంతైనావుందని సీనియర్లు కోరుతున్నారు.

# కళాశాల గెస్ట్ ప్యాకాల్టీ పోస్టుకు ధరఖాస్తు

## - ప్రిన్సిఫాల్ గురుప్రసాద్

**పామిడి, ఆగస్టు 10 ప్రభాతవార్త**

ప్రభుత్వ జూనియర్‌కళాశాలనందు గణితంవిభాగం గెస్ట్ ప్యాకాల్టీ పోస్టుకు అర్హులైన వారు ఈనెల 12వ తేదిలోపు ధరఖాస్తు చేసుకోవాలని కళాశాల ప్రిన్సిఫాల్ గురుప్రసాద్ 'ప్రభాతవార్త' ద్వార తెలియజేశారు. తాత్కాలిక ప్రాతిపదికన భర్తీ చేయనున్న గణితం విభాగం గెస్ట్ ప్యాకాల్టీ పోస్టుకు సంబందిత సబ్జెక్టులో పీజీ అర్హత ఉండాలన్నారు. 14వ తేది ఉదయం డిపార్ట్‌మెంట్ ఇంటర్యూ నిర్వహించటం జరుతుందని వెల్లడించారు.

# ఆపదలో వున్న వారికి చేయూత అందించడమే మానవత లక్ష్యం..



నూతన కార్యవర్గం ప్రమాణ స్వీకారం చేస్తున్న దృశ్యం

**అనంతపురం క్రైమ్ ఆగస్ట్ 10 ప్రభాతవార్త**

ఆపదలో వున్న వారికి చేయూత అందించడమే మానవత లక్ష్యం అని పలువురు వక్తలు అభిప్రాయపడ్డారు. మానవత స్వచ్ఛంద సేవా సంస్థ, అనంతపురం నగర శాఖ చైర్మన్ శీలా జయరామప్ప అధ్యక్షతన సోమవారం స్థానిక ఎన్జీఓ హోమ్ సమావేశ మందిరంలో నూతన కార్యవర్గ సభ్యుల ప్రమాణ స్వీకార మహోత్సవం 2026-27 ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మానవత సంస్థ గత మూడేగా నిర్వహిస్తున్న పలు సామజిక సేవా కార్యక్రామాలను తెలియజేసారు. సభ్యుల సహకారంతో ఇప్పటి వరకు 620మంది సభ్యత్వనమోదు కార్యక్రమం దిగ్విజయంచేయడం జరిగిందన్నారు. ముఖ్య అతిథులు గౌరవ సలహాదారులు ఎస్ రఘునాథ్ మాట్లాడుతూ తరతరాలనుంచి మనసంస్కృతిసాంప్రదాయాలుఅనుగుణంగావస్తున్న కుటుంబవ్యవస్థ రాను రాను నిర్వీర్యం అవుతోందన్నారు. మానవతా సంబంధాలు, నైతిక విలువలు పూర్తిగా కనుమరుగు అవుతున్న ప్రస్తుత సమాజంలో వాటికి పునరుజ్జీవనం తెచ్చేలా మన సంస్థ తరుపున పలు విద్యా సంస్థల్లో యువతకు తగు రీతిలో అవగాహనా తరగతులు నిర్వహించాలన్నారు కేంద్ర కమిటి డైరెక్టర్ రాటాల గోపి నూతన కార్యవర్గ సభ్యులచే ప్రమాణ స్వీకారం చేయించారు. ఆపదలోఉన్న ప్రతీఒక్కరికిఎంతోకొంత సహాయం అందించాలని, ప్రత్యేకించి విద్య,వైద్యం పరంగా ఇబ్బందుల్లో ఉన్న వారికి తగిన రీతిలో సహాయ సహకారాలందించాలని సూచించారు. అలాగే, ఆత్మీయ సహకార కమిటీ ద్వారా మానవత సంస్థ కుటుంబ సభ్యులెవరైనా మరణించిన సందర్బంలో, వారికి అన్ని విధాలుగా సహకరించాలని మనవి చేసారు.

**నూతన కార్యవర్గ సభ్యులు 202627..:**

ఉమ్మడి అనంతపురం జిల్లా అధ్యక్షులుగా ఎస్ రఘునాథ్, అనంతపురం రీజియన్అధ్యక్షులుగా శీలాజయరామప్ప, సత్యసాయి రీజియన్ అధ్యక్షులుగా వి నరసింహారెడ్డి, అనంతపురం నగరశాఖచైర్మన్‌గా రాజశేఖర్‌రెడ్డి కో చైర్మన్‌గా యు.చంద్రశేఖర్‌రెడ్డి కన్వీనర్‌గా వి.నాగరాజేశ్వరి అనంతపురం నగర శాఖఅధ్యక్షులుగా ఎం.ప్రకాష్‌బాబు కార్యదర్శిగా కె.వి దివాకర్, కోశాధికారిగా బిరామమూర్తి, ఉపాధ్యక్షులుగా ఈనారాయణస్వామి సంయుక్త కార్యదర్శిగా యు శంకర్‌నారాయణరాజు, డైరెక్టర్లుగా బినారాయణ,గోవిందరాజులు శ్రీరాములుపదవీప్రమాణ స్వీకారంచేశారు. ఈకార్యక్రమంలో కేంద్రకమిటీ డైరెక్టర్ చెన్న కృష్ణారెడ్డి, రిటైర్డ్ అడిషనల్ ఎస్పీ సత్యనారాయణ రావు, అనంతపురం జిల్లా పెన్షనర్స్ అసోసియేషన్ అధ్యక్షులు పెద్దన గౌడ్, సహాధ్యక్షులు ప్రభాకర్ ప్రభాకర్, ధర్మవరం మానవత సంస్థ చైర్మన్ నారాయణమూర్తి బుక్కపట్నం చైర్మన్ చెన్న కృష్ణారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# రూఫ్ టాప్ సోలార్ లో ఎపిఎస్పిడిసిఎల్ కు మరో మైలురాయి

## 50 వేల సర్వీసులు గ్రిడ్ కు అనుసంధానం



ఏపీఎస్పీడీసీఎల్ సిఎండి శివశంకర్

**అనంతపురం కలెక్టరేట్ ఆగస్టు 10 ప్రభాతవార్త**

సాంప్రదాయేతర ఇంధన వనరుల వినియోగాన్ని ప్రోత్సహించడంలో భాగంగా ఎస్సీ, ఎస్టీ కుటుంబాలకు సౌర విద్యుత్తును అందుబాటులోకి తీసుకువచ్చే పనులను ఎపిఎస్పిడిసిఎల్ వేగవంతం చేసింది. ఎస్సీ, ఎస్టీ విద్యుత్ వినియోగదారుల గృహాలపై రూఫ్ టాప్ సోలార్ వ్యవస్థలను ఏర్పాటుచేసి, వాటిని గ్రిడ్‌కు అనుసంధానంచేసే క్రమంలో ఎపిఎస్పిడిసిఎల్ 50వేల సర్వీసుల మైలు రాయిని చేరుకుందని ఏపీఎస్పీడీసీఎల్ సిఎండి శివశంకర్ ఒక ప్రకటనలో చెప్పారు. కేంద్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న పిఎం సూర్యఘర్ ముఫ్త్ బిజిలీ యోజన పథకం కింద దేశవ్యాప్తంగా ఒకకోటి రూఫ్‌టాప్ సోలార్ సిస్టమ్స్ ను ఏర్పాటు చేయాలనే లక్ష్యంలోభాగంగా అనంతపురం,శ్రీసత్యసాయి, నెల్లూరు,తిరుపతి, చిత్తూరు, అన్నమయ్య, కడప,కర్నూలు, నంద్యాలజిల్లాల్లో 415 మెగావాట్ల సామర్థం తో 2.07 లక్షల ఎస్సీ, ఎస్టీ వినియోగదారుల గృహాలపై రూఫ్ టాప్ సోలార్ వ్యవస్థలను ఏర్పాటు చేయడంపై ఎపిఎస్పిడిసిఎల్ ప్రత్యేక దృష్టి సారించింది. ఎపిఎస్పిడిసిఎల్ పరిధిలో క్షేత్రస్థాయిలో అధికారులు, సిబ్బందితోపాటు సంబంధిత ఏజెన్సీల సమన్వయంతో సోలార్ ఏర్పాటు పనులను త్వరితగతిన పూర్తి చేయాలనే లక్ష్యంతో ఎపిఎస్పిడిసిఎల్ పని చేస్తోంది. సౌర విద్యుత్ వినియోగాన్ని మరింత ప్రోత్సహించడంతోపాటు గ్రిడ్ కు అనుసంధానం పనుల్లో సంస్థ 50 వేల మైలు రాయిని చేరుకోవడం చాలా సంతోషంగా ఉందన్నారు. ఈ ప్రక్రియలో సంస్థ అధికారులు, సిబ్బంది, సోలార్ ఏజెన్సీల కృషి అభినందనీయం. ఇప్పటివరకు 1.01 లక్ష గృహాలపై సోలార్ వ్యవస్థలను ఏర్పాటు చేశాం. మిగిలిన 1.06 లక్షల గృహాలపై కూడా నిర్ణీత గడువు లోగా సోలార్ ఏర్పాటు పనులను పూర్తి చేస్తామని సిఎండి శివశంకర్ చెప్పారు.

# యస్వీ డిగ్రీ, పిజి కళాశాలలో నషా ముక్త్ భారత్ అభియాన్ కార్యక్రమం




మాట్లాడుతున్న కళాశాల ప్రిన్సిపాల్ డా.ఎన్.ఏ.వి.ప్రసాద్

**అనంతపురం న్యూటౌన్, ఆగస్టు 10 ప్రభాతవార్త**

స్థానిక ఎస్.వి. డిగ్రీ పీజీ కళాశాలలో సోమవారం నషా ముక్త్ భారత్ అభియాన్ కార్యక్రమాన్ని కళాశాల వైస్ చైర్మన్ సి.చక్రధర రెడ్డి ఆదేశాలమేరకు ఎన్.ఎస్.ఎస్ ఆధ్వర్యంలో ఈగల్ క్లబ్, అనంతపురం వారి సహకారంతో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్బంగా కళాశాల ప్రిన్సిపాల్ డా.ఎన్.ఏ.వి.ప్రసాద్ మాట్లాడుతూ.. మన దేశంలో యువతలో, సమాజంలో వ్యసనాల వలన కలిగే ప్రమాదాలు పెరుగుతున్నాయన్నారు. ఈగల్ టీమ్ సభ్యులు బి.నలప రెడ్డి ముఖ్య అతిథులుగా హాజరై, మాదకద్రవ్యాల వినియోగం వల్ల కలిగే అనర్థాలు, యువతపై వాటి ప్రభావం మరియు మాదకద్రవ్యాలకు దూరంగా ఉండాల్సిన ఆవశ్యకతపై విద్యార్థులకు అవగాహన కల్పించారు. అనంతరం డి.అమర్నాథ్ రెడ్డి మాట్లాడుతూ.. మన జీవితంలో విద్య మన భవిష్యత్తును నిర్దేశించే కీలకపాత్ర పోషిస్తుంది. కానీ, మన నడకనూ, మన జీవితంలో పెద్దప్రమాదాలుకూడా ఉన్నాయి - అవి వ్యసనాలు.నాషా,మద్యం, ధూమపానం, మరిచిపోయే మందులు వంటి వ్యసనాలు మనఆరోగ్యాన్ని, మనభవిష్యత్తు సాధనాలను దెబ్బతీసే ప్రమాదాలు. అందుకే, ఈ వ్యసనాల పై అవగాహన పెంచడం, వాటి నుంచి దూరంగా ఉండడం మన బాధ్యత అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో కళాశాల ఏ.ఓ.ఎ.శ్రీనాథ్, ఎన్ .ఎస్.ఎస్ ప్రోగ్రామ్ ఆఫీసర్లు జి.ఆనంద్ బాబు, టి.సుధర్శన్ రెడ్డి,ఎన్ .ఎస్.ఎస్ వాలంటీర్లు. విద్యార్థులు పాల్గొన్నారు.

# శింగనమలలో తాగునీటి సమస్యను తక్షణమే పరిష్కరించండి

## - బిజెపి మండల కన్వీనర్ బొమ్మన ఓబిరెడ్డి

**శింగనమల, ఆగస్టు 10 ప్రభాతవార్త**



తహశీల్దారు శేషారెడ్డికి వినతిపత్రం అందజేస్తున్న దృశ్యం

మండలకేంద్రంలోని నెలకొన్న తాగునీటి నమస్యను తక్షణమే పరిష్కరించాలని బిజెపి మండల కన్వీనర్ బొమ్మన ఓబిరెడ్డి తహశీల్దారు శేషారెడ్డికి వినతిపత్రం అందజేశారు. ఈసందర్బంగా ఆయన మాట్లాడుతూ.. మండల కేంద్రంలో పలు కాలనీలలో నీటి సమస్య తీవ్రంగా నెలకొందని, అదే విధంగా మండల పరిధిలోని వివిధ గ్రామాలలో బోరు బావులలో నీరు అడుగంటి తాగునీటి సమస్య అధికంగాఉందని, వెంటనే ఆర్‌డబ్ల్యూఎస్ అధికారులు స్పందించి నీటి సమస్యను పరిష్కరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో బిజెపి మండల ఉపాధ్యక్షులు ఆంజినేయ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# సాఫ్ట్ స్కిల్స్ నేటి విద్యార్థులకు అత్యంత అవసరం



సాఫ్ట్ స్కిల్స్ కార్యక్రమంలోని దృశ్యం

**అనంతపురం న్యూటౌన్, ఆగస్టు 10 ప్రభాతవార్త**

ప్రస్తుత పోటీ ప్రపంచంలో విద్యార్థులు కేవలం విద్యార్హతలు, సాంకేతిక పరిజ్ఞానంతో మాత్రమేకాకుండా, సమర్థవంతమైన కమ్యూనికేషన్, నాయకత్వ లక్షణాలు, సమయపాలన, బృంద స్ఫూర్తి, సమస్య పరిష్కార నైపుణ్యాలు, సానుకూల దృక్పథం వంటి సాఫ్ట్ స్కిల్స్‌ను కూడా అభివృద్ధి చేసుకోవాల్సిన అవసరం ఉందని వక్త ఎస్. ఎం.డి.షరీఫ్ పేర్కొన్నారు. ప్రభుత్వ కళాశాల (ఎ), అనంతపురములోని ఆంగ్ల విభాగం ఆధ్వర్యంలో సోమవారం సాఫ్ట్ స్కిల్స్- నీడ్ఆఫ్అవర్ అనేఅంశంపై అవగాహనా కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య వక్తగా పాల్గొన్న ఎస్. ఎం.డి. షరీఫ్ విద్యార్థులను ఉద్దేశించి ప్రసంగించారు. ఈ కార్యక్రమంలో ఆంగ్ల విభాగాధిపతి డాక్టర్ తాళంకి జీవన్ కుమార్, అధ్యాపకులు డాక్టర్ శమా భారతి, డాక్టర్ ఉషరాణి, షబానా, ఇతర అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు. విద్యార్థులలో సాఫ్ట్ స్కిల్స్‌పై అవగాహన పెంపొందించి, వారిని ఉన్నత విద్య, ఉద్యోగం మరియు భవిష్యత్ వృత్తి జీవితానికి సన్నద్ధం చేయడమే ఈ కార్యక్రమం ప్రధాన ఉద్దేశ్యమని నిర్వాహకులు తెలిపారు.

# క్విట్ ఇండియా స్ఫూర్తితో అనంతపురంలో శాసన ఉల్లంఘన

- జాతీయ రహదారిపై రాస్తారోకోకు యత్నం - అడ్డుకున్న పోలీసులు
- డీఎస్పీ ఆధ్వర్యంలో భారీగా పోలీసుల మోహరింపు
- కార్మికులు, రైతులు, ప్రజా సంఘాల నాయకుల అరెస్టు




ర్యాలీ నిర్వహిస్తున్న దృశ్యం

**అనంతపురం, ఆగస్టు 10 ప్రభాతవార్త బ్యూరో**

క్విట్ ఇండియా ఉద్యమ స్ఫూర్తితో కార్మికులు, రైతులు, వ్యవసాయ కార్మికులు, ప్రజా సంఘాల ఆధ్వర్యంలో అనంతపురం జిల్లా కేంద్రంలో సోమవారం నిర్వహించిన శాసన ఉల్లంఘన కార్యక్రమం ఉద్రిక్తంగా మారింది. కేంద్ర ప్రభుత్వ కార్మిక, రైతు, ప్రజా వ్యతిరేక విధానాలను నిరసిస్తూ ఆందోళనకారులు జాతీయ రహదారిపై రాస్తారోకో నిర్వహించేందుకు ప్రయత్నించగా పోలీసులు అడ్డుకున్నారు. డీఎస్పీ ఆధ్వర్యంలో భారీగా పోలీసులు మోహరించి ఆందోళనకారులను చుట్టుముట్టారు. పోలీసులు అడ్డుకున్నప్పటికీ కార్మికులు, రైతులు, ప్రజా సంఘాల నాయకులు వెనక్కి తగ్గకుండా నినాదాలు చేస్తూ నిరసన కొనసాగించారు. అనంతరం పలువురు నాయకులు, కార్యకర్తలను పోలీసులు బలవంతంగా అరెస్టు చేసి పోలీస్‌స్టేషన్‌కు తరలించారు. ఈ సందర్భంగా సీఐటీయూ రాష్ట్ర కార్యదర్శి ఎస్. నాగేంద్ర కుమార్, ఏఐటీయూసీ రాష్ట్ర డిప్యూటీ సెక్రటరీ రాజారెడ్డి, రైతు సంఘం నాయకులు ఆర్. చంద్రశేఖర్ రెడ్డి, మల్లికార్జున, రైతు కూలీ సంఘం నాయకులు నాగరాజు తదితరులు మాట్లాడుతూ.. క్విట్ ఇండియా ఉద్యమం దేశ చరిత్రలో ఒక ఘట్టం మాత్రమే కాదని, అన్యాయానికి వ్యతిరేకంగా ప్రజలు ఐక్యంగా పోరాడేందుకు నిరంతరం స్ఫూర్తినిచ్చే మహత్తర ఉద్యమమని అన్నారు. బ్రిటిష్ సామ్రాజ్యవాద పాలనకు వ్యతిరేకంగా ఆనాడు దేశ ప్రజలు భయాన్ని వీడి వీరోచితంగా పోరాడారని, స్వాతంత్రం కోసం ప్రాణాలను సైతం లెక్కచేయకుండా ఉద్యమించారని గుర్తుచేశారు. ఈ కార్యక్రమంలో సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షులు టి.గోపాల్, ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి రాజేష్ గౌడ్, సిఐటియు నగర నాయకులు ఎన్టీఆర్ శ్రీనివాసులు, శివ ప్రసాద్, ఆజం భాష, ఆది,మధు, వెంకట్ నారాయణ, చీమల ప్రకాష్ రెడ్డి, ఇర్ఫాన్, శంకర్, బంగారు నాగరాజు, ఆదినారాయణ, తిరుమలేష్, స్వాతి, ఎర్రిస్వామి, రైతు సంఘం జిల్లా కార్యదర్శి ఆర్. చంద్రశేఖర్ రెడ్డి, శివారెడ్డి, చెన్నప్ప యాదవ్, ఐద్వా కార్యదర్శి అశ్వని, ఫరీదా, ఏఐటీయూసీ నాయకులు చిరంజీవి, కృష్ణుడు, రాజు, రైతు కూలీ సంఘం నాయకులు నాగరాజు, రాయుడు తదితరులు పాల్గొన్నారు.

# ఉద్యోగ ఉపాధ్యాయులు ఉద్యమ బాట పట్టకముందే ముఖ్యమంత్రి ఎన్నికలు హామీలు అమలు చేయాలి

## - యుటిఎఫ్ రాష్ట్ర కార్యదర్శి దేవేంద్రమ్మ



జెండాకు వందనం చేస్తున్న యుటిఎఫ్ నాయకులు

**అనంతపురం న్యూటౌన్, ఆగస్టు 10 ప్రభాతవార్త**

అనంతపురం జిల్లా యుటిఎఫ్ కార్యాలయంలో యుటిఎఫ్ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా జిల్లా అధ్యక్షులు కోటేశ్వరప్ప అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో జెండా ఆవిష్కరణను రాష్ట్ర కార్యదర్శి దేవేంద్రమ్మ, రాష్ట్ర ఆడిట్ కమిటీ మెంబర్ రమణయ్య సంయుక్తంగా ఆవిష్కరించారు. రాష్ట్ర కార్యదర్శి దేవేంద్రమ్మ మాట్లాడుతూ.. శ్వేత పత్రం విడుదల చేసి ఉద్యోగ ఉపాధ్యాయుల జీతాలపై తప్పుడు లెక్కలు చెప్పడంపై ఉన్న శ్రద్ధ ఎన్నికలకు ముందు ఇచ్చిన హామీల అమలుపై ఎందుకు లేదని అన్నారు. వెంటనే పి.ఆర్.సి కమిటీ వేసి ఐఆర్ 30 శాతం ప్రకటించి పెండింగ్ డీఏ లు విడుదల చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యదర్శి దేవేంద్రమ్మ రాష్ట్ర ఆడిట్ కమిటీ మెంబర్ రమణయ్య జిల్లా అధ్యక్షులు కోటేశ్వరప్ప రాష్ట్ర కౌన్సిలర్ గోవిందరాజులు ఆడిట్ కమిటీ కన్వీనర్ గంగాధర్ మండల నాయకులు గోపాల్,అనిల్ కుమార్ పాల్గొన్నారు

# వికసిత్ భారత్ గ్యారంటీ ఫర్ రోజ్గార్, అజీవిక మిషన్ (గ్రామీణ)



మాట్లాడుతున్న బృందం సభ్యులు

**అనంతపురం న్యూటౌన్, ఆగస్టు 10 ప్రభాతవార్త**

సోమవారం తేదినా గుమ్మగట్ట మండలంకు కర్ణాటక ప్రభుత్వం, చిత్రదుర్గ జిల్లా నుండి హెచ్.హనుమంతప్ప ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్, పంచాయత్ డెవలప్మెంట్ ఆఫీసర్స్ వారు బృందంగా గుమ్మగట్ట మండలంకు వికసిత్ భారత్ గ్యారంటీ ఫర్ రోజ్గార్ మరియు అజీవిక మిషన్ (గ్రామీణ) విబిజి రామ్‌జి పథకం కింద నిర్వహించిన పనులను పరిశీలించేందుకు బృందంగ రావడం జరిగింది. ఇందులో మొదటగా 75 వీరాపురం గ్రామ పంచాయితీ నందు వాటర్ హార్వెస్టింగ్ పాండ్ పనిని పరిశీలించారు. అదేవిదంగా అక్కడ పని చేస్తున్నా శ్రామికులతో చర్చిస్తూ వారికి రోజువారి కూలి ఎంత వస్తుంది అని అలాగె మీకు ఏఏ రకాల పనులను కల్పిస్తున్నారు, అని అడిగడం జరిగింది. అలాగే క్యాటల్ షెడ్ పనిని, మ్యాజిక్ డ్రైన్స్ కూడ పరిశీలించారు. ఈ యొక్క కార్యక్రమం నందు చిత్రదుర్గ జిల్లా నుండి హెచ్.హనుమంతప్ప ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్, పంచాయత్ డెవలప్మెంట్ ఆఫీసర్స్, అలాగే కల్యాణదుర్గం అసిస్టెంట్ ప్రాజెక్ట డైరెక్టర్ రాజా రవ్, కెపాసిటీ బిలింగ్ అసిస్టంట్ ప్రాజెక్ట డైరెక్టర్ విజయకుమర్, మండల పరిషత్ అభివృద్ధి అధికారి, జయరాములు, అడిషనల్ ప్రోగ్రాం అధికారి సురేష్ కుమార్, ఇంజనీరింగ్ కన్సల్టెంట్ రవి కుమార్, అందరు సాంకేతిక సహాయకులు, క్షేత్ర సహాకులు, కంప్యూటర్ ఆపరేటర్లు గుమ్మగట్ట సిబ్బంది పాల్గొన్నారు.

# 88 మంది అభ్యర్థులు గైర్హాజరు

**అనంతపురం న్యూటౌన్, ఆగస్టు 10 ప్రభాతవార్త**

ఉపాధ్యాయ హర్షత పరీక్షకు సోమవారం 88 మంది గైర్హాజరైనట్లు డిఈఓ ఒక ప్రకటనలో తెలిపారు. మొత్తం ఆరు పరీక్ష కేంద్రాలలో రెండు సెషన్స్‌లకు గాను ఉదయం 9:30 నుంచి 12:00 వరకు, మధ్యాహ్నం 2:30 నుంచి 5:00 గంటల వరకు నిర్వహించిన పరీక్షలకు 1,532 మంది అభ్యర్థులకుగాను 1,444 మ ంది హాజరు కాగా 88 మంది గైర్హాజరైనట్లు తెలిపారు.

# తాడిపత్రిలో హై టెన్షన్

**మొదటిపేజీ తరువాయి...**వైఎస్ఆర్‌సిపినాయకులు, కార్యకర్తలు వైఎస్ఆర్ విగ్రహం వద్దకు రావడానికి బయలుదేరారు. రూరల్ సిఐ నారాయణరెడ్డి మాజీ ఎమ్మెల్యే పెద్దారెడ్డితో చర్చలు జరిపారు. అనంతరం పెద్దారెడ్డి పార్టీ నాయకులు, కార్యకర్తలు కలిసి వైఎస్ఆర్ విగ్రహం వద్దకు బయలుదేరడంతో రూరల్ సిఐ నారాయణరెడ్డి, పట్టణ ఆరోహణరావులు పెద్దారెడ్డిని అడ్డుకోవడంతో పోలీసులు వైఎస్ఆర్‌సిపి నాయకుల మధ్య తోపులాట చోటుచేసుకుంది. మాజీ ఎమ్మెల్యే పెద్దారెడ్డి వైఎస్ఆర్‌సిపి నాయకులు పోలీసులను తోసుకుంటూ 100 మీటర్లు రోడ్డుపైకి వచ్చి వెళ్లడానికి ప్రయత్నించగా పోలీసులు అడ్డుకున్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు, మంత్రి నారా లోకేష్‌కు వ్యతిరేకంగా వైఎస్ఆర్ సీపీ నాయకులు నినాదాలు చేశారు. దాదాపు గంట పాటు నాయకులు, కార్యకర్తలతో రోడ్డుపైనే బైఠాయించిన పెద్దారెడ్డి ప్రచార వాహనం ఎక్కి కార్యకర్తలను ఉద్దేశించి ప్రసంగించారు. ప్రభుత్వానికి వ్యతిరేకంగా ఆయన ఘాటైన వ్యాఖ్యలు చేశారు. అనంతరం ఆయన తన నివాసానికి చేరుకోవడంతో సమస్య సద్దుమణిగింది.

# నిరసన గళంపై ఆంక్షల కత్తి..!



పోలీసు వలయంలో మాజీ ఎమ్మెల్యే కేతిరెడ్డి పెద్దారెడ్డి

**మొదటిపేజీ తరువాయి...** బైఠాయించారు. పోలీసుల చర్యలను నిరసిస్తూ ఆ ఇద్దరు నాయకులు ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇక తాడిపత్రిలో పోలీసులు, జేసీ ప్రభాకర్‌రెడ్డిల తీరుపై కేతిరెడ్డి పెద్దారెడ్డి ధ్వజమెత్తారు. తాడిపత్రి నియోజకవర్గంలో పోలీసులు జేసీ ప్రభాకర్‌రెడ్డికి బానిసలుగా బతుకీడుస్తున్నారని, తమ కార్యకర్తలు అలా బానిసలుగా బతకడానికి సిద్ధంగా లేరని పెద్దారెడ్డి వ్యాఖ్యానించారు. జేసీ ప్రభాకర్‌రెడ్డికి, పోలీసు కేసులకు జడిసేది లేదని, తమ కార్యక్రమాలను తాము అనుకున్న తీరులో నిర్వహించడానికే ప్రయత్నం చేస్తామని ఆయన అన్నారు. కేతిరెడ్డి పెద్దారెడ్డికి మద్దతుగా నిలిచిన వారిలో మైనారిటీ రాష్ట్ర నాయకులు ఫయాజ్ బాషా, పేరం స్వర్ణలత, పెద్దపేట లక్ష్మిదేవి, నాగూర్ షరీఫా, మౌళీశ్వరి, కంచం రామ్మోహన్‌రెడ్డి, బాలా రమేష్‌బాబు, వెన్నపూస వెంకట్రామిరెడ్డి, భోగాతి బ్రహ్మానందరెడ్డి, యాడికి మండల కన్వీనరు సంజీవరాయుడు, సోషియల్ మీడియా కన్వీనర్లు పఠాన్ ఫరూక్, బ్రహ్మానందరెడ్డి మాజీ సర్పంచి పద్మనాభరెడ్డి, చిక్కేపల్లి అశోక్, మూలా రవి, మాజీ ఎంపీపీ రామమూర్తి రెడ్డి, నరసాపురం రామాంజులు రెడ్డి, వేమనాథరెడ్డి, ఎద్దుల శరభారెడ్డి, రవితేజరెడ్డి తదితరులు ఉన్నారు. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా సీఐలు ఆరోహణరావు, నారాయణరెడ్డి,శ్రీనివాసులు, ఎస్సైలు గౌస్, గోపాల్ తదితరులు బందోబస్తు నిర్వహించారు.

# గ్రామీణ విద్యార్థుల భవిష్యత్తుకు విద్యాచక్రం

**మొదటిపేజీ తరువాయి...** కేటాయించి తల్లుల ఖాతాల్లో జమ చేసిందన్నారు. 30 వేల మంది అంగన్వాడీ సిబ్బందికి కూడా ఈ పథకం ద్వారా ప్రయోజనం కల్పించామని పేర్కొన్నారు.

**వైసిపి పాలనలో విద్యావ్యవస్థ నిర్వీర్యం :**

గత ప్రభుత్వహయాంలో విద్యావ్యవస్థను నిర్లక్ష్యం చేశారని, విద్యార్థులకు అందించే పలు వస్తువులపై రాజకీయ ప్రచారం నిర్వహించారని ఎమ్మెల్యే విమర్శించారు. విద్యార్థుల సంక్షేమం విషయంలో రాజకీయాలకు అతీతంగా పనిచేసి విద్యా వ్యవస్థను బలోపేతం చేయాల్సిన అవసరం ఉందన్నారు.

**పరిశ్రమలతో ఉపాధి అవకాశాలు:**

ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్‌కల్యాణ్, మంత్రి నారా లోకేష్ రాష్ట్ర అభివృద్ధి కోసం కృషి చేస్తున్నారని ఎమ్మెల్యే తెలిపారు. తిమ్మసముద్రం ప్రాంతంలో ఇప్పటికే ఉన్న 1,200 ఎకరాలకు అదనంగా మరో 3 వేల ఎకరాల భూమిని సమీకరించి రాష్ట్రంలోనే రెండో అతిపెద్ద ఇండస్ట్రియల్ కారిడార్‌ఏర్పాటుచేసేదిశగా చర్యలు జరుగుతున్నాయని చెప్పారు.

**ఇంటింటికి తెలుగుదేశం కార్యక్రమం:**

అనంతరం గ్రామంలో నిర్వహించిన ఇంటింటికి టీడీపీ కార్యక్రమంలో ఎమ్మెల్యే స్థానిక నాయకులతో కలిసి పాల్గొన్నారు. రెండేళ్లలో ప్రభుత్వం చేపట్టిన సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలను ప్రజలకు వివరించి, వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఆర్థికపరమైన పథకాలను నిర్వహించి ఇతర సమస్యలను అక్కడికక్కడే పరిష్కరించేందుకు తరలించుకున్నారు. ఈ సందర్భంగా నియోజకవర్గాన్ని అభివృద్ధి బాటలో నలుపుతున్న ఎమ్మెల్యే సురేంద్రబాబును గ్రామస్తులు అభిమానంతో కృతజ్ఞత సన్మానం చేశారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులు, తల్లిదండ్రులు, గ్రామ ప్రజలు ఎమ్మెల్యేను సన్మానించి కృతజ్ఞతలు తెలిపారు.

వార్త VAARTHA CLASSIFIEDS

CHANGE OF NAME

★ I, Manjunath S/o Ravindra R/o D.No. 1-725A, Mudigubba, Ananthapuramu Dist, A.P. changed my Name as NAYAPU MANJUNATHA S/o NAYAPU RAVINDRA for all records purpose.

★ I, Kunala Sreeramulu S/o Kunala Govindappa R/o D.No.1-3, OC Colony, Pillalapalli, Brahmasamudram, Anantapur Dist, A.P, changed my Minor Child's Name from KUNALA MAHENRA BHUPATHI NAYADU to KUNALA MAHENDRA BHUPATHI NAIDU for all records purpose.

★ I, Gutta Thimmappa S/o Gutta Anjanaiah R/o D.No.47, OC Colony, Renimakulapalli, Ananthapur Dist., A.P. changed my Minor Child's Name from GUTTA MOHITHA to GUTTA MOUNIKA for all records purpose.

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగినరీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో "వార్త" దినపత్రికకు ఏ విధమైన సంబంధం లేదు.

FORM NO.14 [See Regulation 33(2)]

OFFICE OF THE RECOVERY OFFICER-I/II
DEBTS RECOVERY TRIBUNAL
HYDERABAD (DRT 2)
1st Floor,Triveni Complex, Abids, Hyderabad 500001

DEMAND NOTICE

(NOTICE UNDER SECTIONS 25 TO 28 OF THE RECOVERY OF DEBTS & BANKRUPTCY ACT, 1993 AND RULE 2 OF SECOND SCHEDULE TO THE INCOME TAX ACT, 1961)

RC/274/2026 29.07.2026

State Bank of India
*Versus*
Mr.Dandu Prasad

To
**(CD 1) Mr. Dandu Prasad,** S/o Mr.Kullayappa, D.No.4-125, Sivalayam Road, Chinmaya Nagar, Ananthapuram, Andhra Pradesh-515002.

This is to notify that as per the Recovery Certificate issued in pursuance of orders passed by the Presiding Officer, Debts Recovery Tribunal, Hyderabad (DRT 2) in **OA /261/2025** an amount of **Rs.26,34,037.82** (Rupees Twenty Six Lakhs Thirty Four Thousands Thirty Seven And Paise Eighty Two Only) along with pendentellite and future interest **@ 8.90%** Simple Interest Yearly w.e.f **25/03/2025** till realization and costs of **Rs.69,500/-** (Rupees Sixty Nine Thousands Five Hundred Only) has become due against you (Jointly and Severally / Fully / Limited).

**2.** You are hereby directed to pay the above sum within 15 days of the receipts of the notice, failing which the recovery shall be made in accordance with the Recovery of Debts Due to Banks and Financial Institutions Act, 1993 and Rules there under.

**3.** You are hereby ordered to declare on an affidavit the particulars of your assets on or before the next date of hearing.

**4.** You are hereby ordered to appear before the undersigned on **02/09/2026 at 10:30 a.m.** for further proceedings.

**5.** In addition to the sum aforesaid you will also be liable to pay.

**a)** Such interests as is payable for the period commencing immediately after this notice of the certificate / execution proceedings.

**b)** All costs, charges and expenses incurred in respect of the service of this notice and warrants and other processes and other proceedings taken for recovering the amount due.

**(Given under my hand and the seal of the Tribunal, on this date: 29/07/2026**

**Recovery Officer**
**Debts Recovery Tribunal, Hyderabad (DRT 2)**

# లోకకళ్యాణార్థం బుగ్గరామలింగేశ్వరునికి సహస్ర ఘటాభిషేకం

## - పార్వతీదేవికి శాకాంబరీ అలంకరణ



బుగ్గరామలింగేశ్వరస్వామికి జలాభిషేకం చేసిన దృశ్యం



ఆలయంలో పూలమాలలతో సుందరంగా అలంకరించిన దృశ్యం

**తాడిపత్రిఅర్బన్, ఆగస్టు 10 ప్రభాతవార్త**

లోకకళ్యాణార్థం లోకసంక్షేమం కొరకు తాడిపత్రి పట్టణ సమీపంలోని పెన్నానది తీరాన వెలసిన పురాతన శ్రీబుగ్గరామలింగేశ్వరస్వామి ఆలయంలో ఎమ్మెల్యే జె.సి అశ్మిత్‌రెడ్డి ఆధ్వర్యంలో సోమవారం బుగ్గరామలింగేశ్వరునికి సహస్ర ఘటాభిషేకం నిర్వహించారు. అదేవిధంగా శ్రీపార్వతీదేవి అమ్మవారిని శాకాంబరిదేవిగా అలంకరించారు. సకాలంలో వర్షాలు సమృద్ధిగా కురిసి పాడిపంటలు, ధనధాన్యాలతో ప్రజలకు అయురారోగ్య ఐశ్వర్యాలు కలగాలని సంకల్పిస్తూ ఆషాడమాసం ఆరుద్రనక్షత్రం పురస్కరించుకుని శ్రీబుగ్గరామలింగేశ్వరస్వామికి సహస్ర ఘటాభిషేకం, శ్రీపార్వతీదేవి అమ్మవారిని శాకాంబరిదేవిగా అలంకరించారు. ఇందులో భాగంగా ఉదయం అమ్మవారి పంచలోహ విగ్రహానికి పంచామృతాభిషేకం నిర్వహించారు. అలాగే పార్వతీదేవిని వివిధ రకాల కూరగాయలు, పండ్లు, ఆకుకూరలతో శాకాంబరిదేవిగా అలంకరించారు. అనంతరం గణపతిపూజ, పుణ్యాహ వాచనము, మండపారాధన, మహాన్యాస పారాయణం, స్వామివారికి పంచామృతాభిషేకము, స్వామివారికి సహస్రఘటాభిషేకం, గణపతి హోమం, రుద్ర హోమం, వరుణ హోమం, మహాపూర్ణాహుతి, స్వామివారికి మహా నివేదన, మహామంగళహారతి, తీర్థప్రసాద వినియోగ కార్యక్రమాలు నిర్వహించారు. హాజరైన భక్తులకు అన్నప్రసాద వితరణ కార్యక్రమాన్ని నిర్వహించారు. పెద్దఎత్తున భక్తులు ఆలయానికి చేరుకుని శివపార్వతులను దర్శించుకున్నారు. సాయంత్రం 6 గంటలకు కుందన డ్యాన్స్ అకాడమి వారిచే ఏర్పాటు చేసిన సాంస్కృతి నృత్య కళాప్రదర్శన భక్తులను విశేషంగా అకట్టుకుంది. ఆలయాన్ని వివిధ రకాల పూలమాలలు, మామిడితోరణాలు, అరటి పిలకలతో సుందరంగా అలంకరించారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ చైర్మన్ చంద్రమోహన్‌నాయుడు, ఇఒ రామాంజనేయులు, కమిటీ సభ్యులు చవ్వా రంగనాథరెడ్డి, ఆలయ అర్చకులు శంకరయ్యశర్మ, గిరిశర్మ, యోగానందకుమార్‌శర్మ, రామకృష్ణశర్మ, మహేష్‌స్వామి, రవిశర్మ, సహదేవశర్మ, శంతన్‌శర్మ, పెద్దఎత్తున భక్తులు పాల్గొన్నారు.



హోమం నిర్వహిస్తున్న దృశ్యం



పార్వతీదేవిని కూరగాయలు, పండ్లతో అలంకరించిన దృశ్యం

# మందుబాబులా..మజాకా..!

## - పోలీసులు, ప్రజలను లెక్కచేయని తాగుబోతులు
## - నియంత్రించలేక చేతులెత్తేసిన పోలీసులు



పోలీసు స్టేషన్ వద్ద పోలీసుల ముందే మందుబాబుల హంగామా



మద్యం దుకాణం ఎదుట రోడ్డు మధ్యలో తాగుబోతు వీరంగం

**తాడిపత్రి, ఆగస్టు 10, ప్రభాతవార్త:**

'మందు బాబులం..మేము మందు బాబులం..మందేస్తే మాకు మేమే మహారాజులం' అన్నట్లు తాడిపత్రి పట్టణ పోలీసు స్టేషన్ ఎదుట ముగ్గురు మందుబాబులు చేసిన హంగామా అందరినీ ఇబ్బందులకు గురిచేసింది. పట్టణ పోలీసుల్లో చాలా వరకు రాజకీయ పార్టీల పోటాపోటీ కార్యక్రమాల బందోబస్తు పనుల్లో నిమగ్నమవడంతో మందేసిన తమకు ముందు వెనక ఎవరూ లేరన్నట్లు ఈ మందుబాబులు ప్రవర్తించిన తీరు చూపరులను చీకాకు పరచింది. ఇద్దరు మందుబాబులేమో పట్టణ పోలీసు స్టేషన్ ప్రధాన గేటు ఎదురుగానే ఒకరిని ఒకరు తిట్టుకుంటూ, కొట్టుకుంటూ హడావుడి చేస్తుంటే..చూపరులేమో పోలీసులంటే బొత్తిడా భయమే లేకుండా పోయిందే అంటూ ఆశ్చర్యంగా చూస్తుండిపోయారు. ఇంతలో ఇద్దరు పోలీసులేమో అక్కడికి వచ్చి వారిని నియంత్రించడానికి విశ్వప్రయత్నం చేసి విఫలమయ్యారు. ఇక పట్టణ పోలీసు స్టేషన్‌కు కూత వేటు దూరంలో ఉన్న మద్యం దుకాణం ఎదుట మందు మైకంలో ఉన్న మరో మద్యం ప్రియుడు రోడ్డుపై పడుకొని వీరంగం చేశాడు. వీర ఫోజులిస్తూ వాహనాలనే నియంత్రించే ప్రయత్నం చేశాడు. అక్కడికి కూడా ఓ కానిస్టేబుల్ వచ్చి ఆ మద్యం ప్రియున్ని అక్కడి నుంచి లేపే ప్రయత్నం చేసి విఫలమయ్యాడు. ఈ రెండు దృశ్యాలను చూసిన స్థానికులు మందుబాబులా మజాకా..అంటూ పెదవి విరుచుకుంటూ అక్కడి నుంచి తరలిపోయారు.

# పిజిఆర్ఎస్ వినతుల పరిష్కారంలో అధికారులు నిర్లక్ష్యం వద్దు

## - పిజిఆర్ఎస్ లో స్వీకరించిన 622 దరఖాస్తులు - జిల్లా కలెక్టర్ ఓ.ఆనంద్



ప్రజలతో అర్జీలు స్వీకరిస్తున్న జిల్లా కలెక్టర్

**అనంతపురం కలెక్టరేట్ ఆగస్టు 10 ప్రభాతవార్త**

పిజిఆర్ఎస్ వినతుల పరిష్కారంలో అధికారులు నిర్లక్ష్యం చేయరాదని జిల్లా కలెక్టర్ ఓ.ఆనందు పేర్కొన్నారు.సోమవారం కలెక్టరేట్లోని రెవిన్యూ భవన్ లో ప్రజా సమస్యల పరిష్కార వేదిక ద్వారా జిల్లా నలుమూలల నుండి వచ్చిన ప్రజల అర్జీలను జిల్లా కలెక్టర్ ఓ.ఆనంద్ స్వీకరించారు. కలెక్టర్ తో పాటు జిల్లా జాయింట్ కలెక్టర్ సి.విష్ణు చరణ్, డిఆర్ఓ మలోల, స్పెషల్ డిప్యూటీ కలెక్టర్లు ఆనంద్, రామ్మోహన్, వెంకటనారాయణ, కిరణ్మయి ప్రజల అర్జీలను స్వీకరించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ... అధికారులు ప్రజా సమస్యలపై ప్రత్యేక దృష్టి సారించి నాణ్యతతో వేగవంతంగా అర్జీలు పరిష్కరించాలన్నారు. ప్రజా సమస్యల పరిష్కార వేదికలో నమోదయ్యే ప్రతి అర్జీ ప్రజల నమ్మకానికి నిదర్శనమని, అందుచేత వాటిని అత్యంత ప్రాధాన్యంతో, నాణ్యతతో, నిర్ణీత వ్యవధిలో పరిష్కరించడం అధికారులు తమ బాధ్యతగా భావించాలని సూచించారు. ప్రభుత్వ సంక్షేమ వసతి గృహాలలో ఉన్న చిన్న చిన్న సమస్యలను పెండింగ్ లేకుండా పరిష్కరించాలన్నారు. పరిష్కరించలేని సమస్యలు ఏవైనా ఉన్నట్లయితే తమ దృష్టికి తీసుకురావాలని జిల్లా కలెక్టర్ వసతి గృహాల సంక్షేమ అధికారులకు సూచించారు.వసతి గృహాలలో ముఖ్యంగా పారిశుద్ధం, విద్యార్థుల ఆరోగ్యం, త్రాగునీటిపై ప్రత్యేక దృష్టి సాధించాలన్నారు. విద్యార్థులకు ప్రభుత్వం నిర్దేశించిన మెనూ ప్రకారం భోజనం ఇవ్వాలన్నారు. ఈసారి ప్రతి విద్యార్థి పదవ తరగతిలో మంచి మార్కులతో పాసయ్యే విధంగా చూడాలన్నారు.పి జి ఆర్ ఎస్ కార్యక్రమంలో మొత్తం 622 అర్జీలు వచ్చాయని తెలిపారు. ఈ సమస్యలన్నీ పెండింగ్ లేకుండా వెంటనే పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ సంబంధిత అధికారులకు ఆదేశాలు జారీ చేశారు.

# 80వ స్వాతంత్ర్య దినోత్సవం ఆగస్టు 10 నుంచి 15 వరకు జిల్లాలో విస్తృతంగా చేపట్టాలి

## - హర్ ఘర్ తిరంగా కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించాలి - జిల్లా కలెక్టర్ ఓ. ఆనంద్



అధికారులకు సూచనలు ఇచ్చిన కలెక్టర్ ఓ ఆనంద్

**అనంతపురం కలెక్టరేట్ ఆగస్టు 10 ప్రభాతవార్త**

80వ స్వాతంత్ర్య దినోత్సవాన్ని పురస్కరించుకుని జిల్లాలోనేషన్ బిల్డింగ్ కార్యక్రమాలను విస్తృతంగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ ఓ.ఆనంద్ సంబంధిత అధికారులను ఆదేశించారు. సోమవారం జిల్లా కలెక్టర్ ఓ.ఆనంద్ కలెక్టరేట్లోని మినీ కాన్ఫరెన్స్ హాల్‌లో స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా జిల్లాలో చేపట్టాల్సిన కార్యక్రమాలపై అధికారులతో సమావేశం నిర్వహించారు. 80వ భారత స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా ఆగస్టు 13 నుంచి 15వ తేదీ వరకు "హర్ ఘర్ తిరంగా" కార్యక్రమాన్ని అత్యంత ఘనంగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ అన్ని శాఖల అధికారులను ఆదేశించారు. జిల్లాలోని ప్రతి ఇల్లు, ప్రభుత్వ కార్యాలయాల వద్ద జాతీయ పతాకాన్ని ఎగురవేయాలన్నారు. అన్ని శాఖల అధికారులు సమన్వయంతో ఆగస్టు 15, కార్యక్రమాలను విజయవంతం చేయాలని కలెక్టర్ పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమాలకు సంబంధించిన ఫొటోలు, సోషల్ మీడియా ద్వారా ప్రచారం చేయాలని సూచించారు.

# మానవత్వం చాటుకున్న జిల్లా కలెక్టర్ శ్యాంప్రసాద్



దివ్యాంగులు, వృద్దులకు అవసరమైన సహాయ ఉపకరణాలను అందజేస్తున్న కలెక్టర్ శ్యాంప్రసాద్

**పుట్టపర్తి, (వైద్యం)ఆగస్టు10: ప్రభాతవార్త**

పుట్టపర్తిలోని రెవెన్యూ భవనంలో గల ఎస్సార్ హాల్ నందు సోమవారం నిర్వహించిన "ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక పిజిఆర్ఎస్ గ్రీవెన్స్ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ తన ఉదారతతో మానవత్వం చాటుకున్నారు వినతులు స్వీకరించే సమయంలో దివ్యాంగులు , వృద్ధుల కష్టాలను గమనించిన కలెక్టర్ అక్కడికక్కడే స్పందించి తక్షణ సహాయాన్ని అందించారు. దివ్యాంగులు, వృద్ధులకు అవసరమైన సహాయ ఉపకరణాలను కలెక్టర్ స్వయంగా పంపిణీ చేశారు. బ్రాహ్మణపల్లికి చెందిన మహమ్మద్ యాసిన్ కు ఒకవినికిడి యంత్రం అన్నపూర్ణమ్మ, సుబ్బమ్మ, గంగన్న, వెంకటమ్మ, పాపులమ్మలకు 5 వినికిడి యంత్రాలు,పై ఐదుగురు వృద్ధులకు 5 చేతి కర్రలు కూడా అందజేయడం జరిగింది. తమ సమస్యలను చెప్పుకోవడానికి వచ్చిన వెంటనే ఏమాత్రం ఆలస్యం చేయకుండా,అక్కడికక్కడే స్పందించి ఉపకరణాలు అందజేసిన జిల్లా కలెక్టర్ లబ్ధిదారులు వారి కుటుంబ సభ్యులు హృదయపూర్వక కృతజ్ఞతలు తెలియజేశారు. గ్రీవెన్స్ కార్యక్రమానికి వచ్చే బాధితుల పట్ల కలెక్టర్ చూపిన శ్రద్ధ, మానవత్వంపై సర్వత్రా హర్షం వ్యక్తమవుతోంది. ఈ కార్యక్రమంలో విభిన్న ప్రతిభావంతులు, వయోవృద్ధుల సహాయ శాఖ అసిస్టెంట్ డైరెక్టర్ జి.అర్చన అర్చన తధితరులు పాల్గొన్నారు.

# 'సర్' ప్రక్రియను సకాలంలో పూర్తి చేయాలి

## -అవగాహన శిక్షణా సమావేశంలో ఆర్డీఓ, కమిషనర్‌లు



'సర్'పై అవగాహన కల్పిస్తున్న కమిషనర్ జస్వంతరావు, హాజరైన బిఎల్‌ఓలు, సూపర్‌వైజర్లు



**అనంతపురం ఆగస్టు10 ప్రభాతవార్త**

'సర్' ప్రక్రియను సకాలంలో పూర్తి చేయాలని బిఎల్ఓ, సూపర్‌వైజర్లకు ఆర్డీఓ, కమిషనర్‌లు ఆదేశించారు. సోమవారం నగరపాలక సంస్థ నూతన కౌన్సిల్ సమావేశపు హాలులో ప్రత్యేక అవగాహన శిక్షణా సమావేశాన్ని ఆర్డీఓ ప్రేమంత్‌కుమార్, నగరకమిషనర్ ఎం.జస్వంతరావులు నిర్వహించి విధినిర్వహణలో ఏమైనా అనుమానాలు, అపోహాలకు సంబంధించి అంశాలను నివృత్తి చేశారు. 'సర్' (స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్)కు సంబంధించి ఎన్నికల విధుల్లో భాగంగా నోటీసులు జారీ, వాటిపై తీసుకోవాల్సిన చర్యలు, సంబంధిత నిబంధనలకు సంబంధించి సిబ్బందికి వారు స్పష్టత కల్పించారు. బిఎల్ఓలు, సూపర్‌వైజర్లు బాధ్యతలను సమన్వయంతో ప్రభుత్వం నిర్దేశించిన గడువులోపు వందశాతం పూర్తి చేయాలన్నారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ ప్రభుత్వ నిబంధనల మేరకు పారదర్శకంగా విధులు నిర్వర్తించాలని, ఏవైనా సందేహాలు వుంటే తన దృష్టికి తీసుకురావాలన్నారు. ఈ ప్రక్రియపై ప్రతి రోజూ బిఎల్ఓలు, సూపర్‌వైజర్ల పనితీరు పురగోతిపై సమీక్ష వుంటుందని, నిర్లక్ష్యం వహిస్తే శాఖాపరమైన కఠిన చర్యలు వుంటాయని హెచ్చరించారు. ఈ సమావేశంలో అనంతపురం అర్బన్ ఇన్‌చార్జ్ తహశీల్దార్ డి.రాజా, ఆర్‌డిఓ ఏఓ నాగమణి, టిపిఓ ఓంకార్, సూపర్‌వైజర్లు, బిఎల్ఓలు పాల్గొన్నారు.

# వినాయక చవితి ఉత్సవాలను.. ప్రశాంత వాతావరణంలో నిర్వహించుకుందాం

## - శాంతి కమిటీ సమావేశంలో ఎమ్మెల్యే కందికుంట వెంకటప్రసాద్



శాంతి కమిటీ సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే కందికుంట వెంకట ప్రసాద్



శాంతి కమిటీ సమావేశానికి హాజరైన వినాయక మండప నిర్వాహకులు, ముస్లిం మత పెద్దలు

**కదిరి, ఆగస్టు 10 ప్రభాతవార్త**

వినాయక చవితి ఉత్సవాలను ప్రశాంతమైన వాతావరణంలో నిర్వహించుకుందామని ఎమ్మెల్యే కందికుంట వెంకటప్రసాద్ పేర్కొన్నారు. సోమవారం పట్టణంలోని ఆర్డిఓ కార్యాలయంలో శాంతి కమిటీ సమావేశం నిర్వహించారు. సమావేశానికి ఎమ్మెల్యే కందికుంట వెంకట ప్రసాద్, ఆర్డిఓ కళావతి, డి.ఎస్.పి శివ నారాయణ స్వామి, గణేష్ మండపల నిర్వాహకులు, ముస్లిం మత పెద్దలు హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కందికుంట వెంకటప్రసాద్ మాట్లాడుతూ.. వినాయక చవితి ఉత్సవాలను, ప్రతి ఒక్కరూ పరస్పర సహకారంతో శాంతియుతంగా సోదర భావంతో నిర్వహించాలని సూచించారు. ఉత్సవాల సందర్భంగా ఎలాంటి అవాంఛనీయ సంఘటన తాగు లేకుండా నిర్వాహకులు, అధికారులు ,సమన్వయంతో పని చేయాలన్నారు. వినాయక నిమజ్జనం ఏర్పాట్లపై మరోసారి గణేష్ మండపాల నిర్వాహకులతో సమావేశం నిర్వహించి వారి అభిప్రాయాలను తెలుసుకుని అనంతరమే నిమజ్జన కార్యక్రమాన్ని ఎన్ని రోజులలో పూర్తి చెయ్యాలని అంశంపై నిర్ణయం తీసుకుంటామని ఎమ్మెల్యే తెలిపారు. సమావేశంలో మునిసిపల్ కమిషనర్ అజయ్ బాబు, తహసిల్దార్ రెడ్డి శేఖర్, సిఐలు వెంకటేశ్వర్లు, నిరంజన్ రెడ్డి, వివిధ శాఖల అధికారులు, ముస్లిం మత పెద్దలు పాల్గొన్నారు.

# జిల్లా తైక్వాండో ఛాంపియన్‌షిప్ పోటీల్లో సత్తా చాటిన తాడిపత్రి క్రీడాకారులు



పోటీలు నిర్వహిస్తున్న దృశ్యం



ప్రతిభ చూపిన క్రీడాకారులు

**తాడిపత్రిఅర్బన్, ఆగస్టు 10 ప్రభాతవార్త**

తాడిపత్రి పట్టణంలోని వైష్ణవి ఇంగ్లీష్ మీడియం స్కూల్ వేదికగా స్పోర్ట్స్ తైక్వాండో అసోసియేషన్ ఆఫ్ అనంతపురం జిల్లా ఆధ్వర్యంలో సోమవారం 7వ అనంతపురం జిల్లా తైక్వాండో ఛాంపియన్‌షిప్-2026 పోటీలను ఘనంగా నిర్వహించారు. ఈ పోటీల్లో తాడిపత్రి క్రీడాకారులు తమ సత్తా చాటారు. ముందుగా ఎంఇఒ నాగరాజు చేతుల మీదుగా ఈ పోటీలను ఘనంగా ప్రారంభించారు. జిల్లా వ్యాప్తంగా 195 మంది క్యోరొగి, 20 మంది పూమ్సే క్రీడాకారులు పాల్గొని తమ ప్రతిభను ప్రదర్శించారు. ఓవరాల్ ఛాంపియన్‌షిప్ ఫలితాల్లో ప్రథమ స్థానం తాడిపత్రి అయాన్ తైక్వాండో అకాడమీ కైవశం చేసుకుంది. అలాగే ద్వితీయ స్థానం తాడిపత్రికి చెందిన వి.ఎన్. అకాడమీ, తృతీయ స్థానం అనంతపురంకు చెందిన రామ్ అకాడమీ, నాల్గవ స్థానం అనంతపురంకు చెందిన శ్రీకాంత్ అకాడమీ కైవశం చేసుకున్నాయి. ఈ కార్యక్రమానికి ఎస్టీఏపీ చైర్మన్ చింతా నీలకంఠరెడ్డి, రిటైర్డ్ జాయింట్ డైరెక్టర్ ఆఫ్ అగ్రికల్చర్ పి.హనుమంతరెడ్డి, రిటైర్డ్ ఎస్.డబ్ల్యూ వార్డెన్ వి.వెంకటకృష్ణయ్య, రిటైర్డ్ ఏఈ, సివిల్ ఇంజనీర్ ఆర్అండ్‌బి టి.సుబ్రహ్మణ్యం, రిటైర్డ్ పీడీ యు.శివయ్య, నిక్షిత్ జువెల్లర్స్ ప్రొప్రైటర్ రవిశంకర్, తదితరులు హాజరై క్రీడాకారులను అభినందించారు. ఈ పోటీల్లో బంగారు పతకాలు సాధించిన క్రీడాకారులు ఈ నెల 21, 22, 23 తేదీల్లో శ్రీకాకుళంలో జరగనున్న రాష్ట్ర స్థాయి తైక్వాండో పోటీల్లో అనంతపురం జిల్లా తరఫున పాల్గొంటారని టోర్నమెంట్ నిర్వాహకులు సాయి తెలిపారు.

# క్రీడలతోనే విద్యార్థులకు మానసిక ఉల్లాసం

## - గ్రామణ క్రీడాకారులకు ఉత్సాహం - అనంత స్పోర్ట్స్ ఛాంపియన్ షిప్ ముగింపు పోటీలకు హాజరైన ఎమ్మెల్యే బండారు శ్రావణిశ్రీ





సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే బండారు శ్రావణిశ్రీ , విజేతలకు బహుమతులు అందజేస్తున్న ఎమ్మెల్యే బండారు శ్రావణిశ్రీ

**శింగనమల, ఆగస్టు 10 ప్రభాతవార్త**

క్రీడలతోనే విద్యార్థులకు మానసిక ఉల్లాసం కలుగుతుందని ఎమ్మెల్యేబండారుశ్రావణిశ్రీ పేర్కొన్నారు. సోమవారం మండల పరిధిలోని పెరవలి గ్రామంలో అనంత స్పోర్ట్స్ ఛాంపియన్ షిప్-2026 క్రీడా పోటీలలో అత్యంత ఉత్సాహంగా ముగిశాయి. నియోజకవర్గ స్థాయి అండర -14 ఫైనల్స్ వేడుకలకు ఎమ్మెల్యే బండారు శ్రావణిశ్రీ ముఖ్యఅతిథిగా విచ్చేసివిజేతలకు బహుమతులు అందజేశారు. ఈసందర్భంగా ఆమె నియోజకవర్గంలోని వివిధ ప్రాంతాల నుంచి తరలి వచ్చిన క్రీడాకారులను ఎమ్మెల్యే ప్రత్యేకంగా అభినందించారు. అనంతరం ఆమె బహిరంగ సభలో మాట్లాడుతూ.. చదువుతోపాటు క్రీడలు కూడా విద్యార్థుల సర్వతోము ఖాభివృద్ధికి ఎంతగానో దోహద పడుతాయన్నారు. గ్రామీణ ప్రాంతాల్లో దాగి ఉన్న క్రీడా కారులను వెలికి తీయడానికి ఇలాంటి ఛాంపియన్ షిప్‌లు వేదిక అవుతున్నాయని ఆమె తెలిపారు. అండర్-14 విభాగంలో హోరాహోరీగా జరిగినమ్యాచ్‌లో విజేతలుగానిలిచిన చిన్నారులకు ఎమ్మెల్యే ఈ కార్యక్రమంలో టిడిపి మండల కన్వీనర్ గోరంట్ల మారుతినాయుడు, రాష్ట్రపంచాయితీరాజ్ కార్యనిర్వాహక కార్యదర్శి దేగల కృష్ణమూర్తి, ఎంపిడిఓ భాస్కర్, ఎంఈఓ నరసింహరాజు, శివ ప్రసాద్, నాయీబ్రాహ్మణ కార్పొరేషన్ డైరెక్టర్ ఆదినారాయణ, సింగిల్ విండో అధ్యక్షులు గుర్రం లక్ష్మీనారాయణ, మాజీ మండల కన్వీనర్ గుత్తా ఆదినారాయణ, పుచ్చకాయల రాము, శింగనమల ఆయకట్టు చైర్మన్ బోయ సత్యనారాయణ, లాయర్ ఈశ్వర్‌రెడ్డి, పిఈటి నరసింహారెడ్డి, పెరవలి మాజీ సర్పంచు రాజు, స్కూల్ కమిటీ చైర్మన్, ప్రధానోపాధ్యాయులు హరినాథ్, ఆ పార్టీ నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున హాజరయ్యారు.

# పీజీఆర్ఎస్ పిటీషన్లకు జాప్యం వద్దు..

## జిల్లా ఎస్పీ జగదీష్..



పిటిషనర్ల సమస్యలు వింటున్న జిల్లా ఎస్పీ

**అనంతపురం క్రైమ్ ఆగస్టు 10 ప్రభాతవార్త**

పీజీఆర్ఎస్ పిటీషన్లకు జాప్యం లేకుండా చట్టబద్ధమైన పరిష్కారంచూపాలని జిల్లాఎస్పీ జగదీష్ ఆదేశించారు. సోమవారం జిల్లా పోలీస్ కార్యాలయంలో నిర్వహించిన ప్రజాసమస్యల పరిష్కారవేదిక కార్యక్రమంలో ఆయన పాల్గొని, ప్రజలనుంచి స్వయంగా 106 వినతులుస్వీకరించారు. ఈసందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ... బాధితుల నుంచి వచ్చిన ప్రతి పిటి షన్‌నూ బాధ్యతా యుతంగా విచారించాలని అధికారులను ఆదేశించారు. ఆన్‌లైన్ ద్వారా ఫిర్యాదులను వెంటనే సంబంధిత పోలీస్ స్టేషన్లకు పంపి, నిర్దేశిత గడువులోగా విచారణ పూర్తి చేయాలన్నారు.

**పిటీషనర్లకు సమాచారం :** ఫిర్యాదుపై విచారణ పూర్తయిన తర్వాత సంబంధిత పిటిషనర్‌కు తప్పని సరిగాసమాచారం అందించి, వారిసంతృప్తిని నిర్ధారించుకోవాలి.

**చట్ట పరిధిలో శాశ్వత పరిష్కారం :** సమస్యలు మళ్లీ పునరావృతం కాకుండా చట్ట పరిధిలో శాశ్వత పరిష్కారం చూపించేలా అధికారులు దృష్టి సారించాలన్నారు. ప్రజల విశ్వాసాన్ని నిలబెట్టేలా పోలీస్ సిబ్బంది సేవాభావంతో పనిచేయాలని ఎస్పీ సూచించారు. కాగా, ఎస్పీ కార్యాలయానికి వచ్చిన బాధితులకు దరఖాస్తుల నమోదులో సిబ్బంది పూర్తి సహాయ సహకారాలు అందించారు. జిల్లా ఎస్పీతో పాటు అదనపు ఎస్పీ ఎం.నాగభూషణం పిటీషనర్ల నుండీ పిటీషన్లు స్వీకరించారు.



పిజిఆర్ఎస్ కు హాజరైన బాధితులు

# ప్రజల సమస్యల కొరకు మొబైల్ సేవలు.. ఎమ్మెల్యే ఎమ్మెస్ రాజు

**మడకశిర టౌన్ ఆగస్టు 10 ప్రభాతవార్త.**

మడకశిర నియోజకవర్గ ప్రజల సమస్యలను త్వరితగతిన పరిష్కరించడంతో పాటు, ప్రజలకు అవసరమైన సేవలను మరింత చేరువ చేసేందుకు మడకశిర ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో మొబైల్ హెల్ప్‌లైన్ సేవలను ప్రారంభించారు. సత్యసాయి జిల్లా అధ్యక్షులు,టిటిడి బోర్డు మెంబర్,ఎమ్మెల్యే ఎమ్మెస్ రాజు , మాజీ శాసనమండలిసభ్యులు గుండుమల తిప్పేస్వామి కలిసి ఈ మొబైల్ సేవలను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యేఎమ్మెస్ రాజు మాట్లాడుతూ నియోజకవర్గంలోని ప్రజలు తమసమస్యలు, అభ్యర్థనలు, ఇతరప్రజాసమస్యలను నేరుగాఎమ్మెల్యే కార్యాలయానికి తెలియజేసేందుకు ఈ సేవలు ఉపయోగపడతాయని తెలిపారు. ప్రజల సమస్యలను సంబంధిత అధికారుల దృష్టికి తీసుకెళ్లి, వాటి పరిష్కారానికి కృషి చేస్తామని అన్నారు. మడకశిర నియోజకవర్గంలోని ప్రతి గ్రామం, ప్రతి కుటుంబానికి ఈ సేవలు అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకుంటామని తెలిపారు. ప్రజలు ఈ సౌకర్యాన్ని సద్వినియోగం చేసుకుని తమ సమస్యలను తెలియజేయాలని ఎమ్మెల్యే గారు కోరారు.

**ప్రజా హెల్ప్‌లైన్ నంబర్ 08493 - 293431 :** మడకశిర నియోజకవర్గప్రజలు ప్రజాసమస్యలు, అభ్యర్థనలు,ఇతర అవసరాలకోసం పై హెల్ప్‌లైన్ నంబర్‌ను సంప్రదించవచ్చు అని తెలిపారు.